# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 7, మార్చి 2025 16 పేజీలు


## పెండింగ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి



16లో.. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

అసలు బాధ్యులెవరు....?

కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఓటమి

కారణం ఏమై ఉంటుంది

అధికార పార్టీకి లీడర్

కరువయ్యాడా

దుష్ప్రచారమా లేక

అంతర్యుద్ధమా



# పట్టభద్రులు చేజారారు

**కరీంనగర్ బ్యూరో,ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలుఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటి తొమ్మిది సంవత్సరాలు బిఆర్ఎస్ అధికారంలో ఉంది.. అనంతరం మొదటిసారి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టి షాక్ ఇచ్చారు..సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు,పీసీసీ చీఫ్ అందరూ కలిసి ప్రచారం చేసినప్పటికీ విజయాన్ని సాధించకపోవడం కాంగ్రెస్ పార్టీలో ఉన్న లోపాలను మరోసారి బహిర్గతం చేసిందనే చెప్పుకోవచ్చు. అంతర్గతంగా కాంగ్రెస్ నాయకులే వేరే పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలిపి ఓట్లు చిలిపోయేలా చేశారనే చర్చ కూడా కొనసాగుతోంది. బిఆర్ఎస్ పార్టీ కూడా అభ్యర్థిని ప్రకటించకుండా, బిజెపికి ఇంటర్నల్ గా మద్దతు తెలిపిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

2లో..



## నైతికంగా విజయం టెక్నికల్‌గా ఓటమి

ఎన్నో ఆలోచనలతో ముందుకు వచ్చాను

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కులం మతం పేరుతో దుష్ప్రచారం

కాంగ్రెస్ అధిష్టానానికి నివేదిక అందిస్తాను

ప్రత్యక్ష రాజకీయాల్లోనే కొనసాగుతా

పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటాను

అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

కన్నీటి పర్యంతమైన అభిమానులు

కరీంనగర్, ప్రభాతవార్త:

ఉమ్మడి కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నైతికంగా విజయం సాధించనని కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు..టెక్నికల్ గా మాత్రమే ఓడిపోయాయని స్పష్టం చేశారు.. రాష్ట్ర ఎన్నికల సంఘంతో పాటు,తాము కూడా పట్టభద్రుల ఓటు ఎలా వేయాల్లో సరైన అవగాహన కల్పించడంలో కొంత వైఫల్యం జరిగినట్లు వెల్లడించారు...గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నరేందర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు అనంతరం జరిగిన కౌంటింగ్ పై మాట్లాడారు...పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కొంతమంది మొదటి నుంచి కులం,మతం పేరుతో ఓట్లు అడిగారాన్నారు...

2లో..



## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన మున్సిపల్ కమిషనర్

ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి వేతనం చెల్లించడానికి 20 వేలు డిమాండ్...

ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో

రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు.

2లో..



16లో..

## విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలి

ఈనెల 21 నుండి 10వ తరగతి పరీక్షలు

పరీక్ష కేంద్రాలలో అన్ని వసతులు ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విద్యార్థులు ఒత్తిడి గురు కాకుండా పరీక్షలు రాసి ఉన్నత మార్కులు సాధించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు పాంప్లెట్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పాల్గొన్నారుగురువారం రోజున పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత..



16లో..

## పసుపు రైతులు దళారులను ఆశ్రయించవద్దు

జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

మెట్ పల్లి, ప్రభాతవార్త:

రైతులు పసుపును వ్యవసాయ మార్కెట్ లోనే విక్రయించాలని,దళారులను ఆశ్రయించవద్దని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.మెట్ పెల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఆరబోసిన పసుపు కొమ్ములను గురువారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా పసుపులో పలు రకాల గురించి వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే పసుపు కొనుగోలు ఎలా చేస్తున్నారు, ఎక్కడికి ట్రాన్స్పోర్ట్ చేస్తున్నారు తదితర వివరాలు తెలుసుకున్నారు.అనంతరం వ్యవసాయ మార్కెట్ లో రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడుతూ..

# పట్టభద్రులు "చే" జరారు

మొదటి పేజీ తరువాయి..

గత 6 నెలలుగా క్షేత్ర స్థాయిలో ఉంటూ అందరికంటే ముందుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఓటమి పాలవడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.సుమారు ఒక లక్ష మంది పట్టభద్రుల ఎన్ రోల్ మెంట్ కూడా నరేందర్ రెడ్డి టీమ్ చేసింది.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో 42 నియోజక వర్గాల్లో ఎక్కువ శాతం మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి చెందినవారే కానీ ఎమ్మెల్సీ గా వారు నిలబెట్టిన అభ్యర్థిని మాత్రం గెలిపించుకోలేకపోయారు... అసలు కాంగ్రెస్ లో ఏం జరుగుతుంది ఎందుకు గెలిచే చోట ఓడిపోయారు.. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలే అపజయానికి కారణం అయి ఉండొచ్చు అనే విమర్శలు వినిపిస్తున్నాయి..కొంతమంది అభ్యర్థులు ఇతర పార్టీల వారికి అంతర్గతం సపోర్ట్ చేసినట్లు స్పష్టం అవుతోంది..ఇదే విషయాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఇటీవలే ప్రస్తావించారు..కొంతమంది కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు వారు చెప్పిన వారికి,ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వకపోవడంతోనే వేరే పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి....

**అనైతిక పొత్తు:**

బీజేపి,బీఆర్ఎస్ అనైతిక పొత్తు వల్లే ఎమ్మెల్సీ ఫలితాలు తారుమారై ఉండొచ్చు అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు..అయితే రాష్ట్రంలో తొమ్మిది ఏండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించకుండా బీజెపి కి సపోర్ట్ చేసిందనే కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు..బీజెపి,బీఆర్ఎస్ ఒక్కటైయి ఎన్నికల్లో వేరే అభ్యర్థిని నిలబెట్టి ఓట్లు చీల్చారని వార్తలు వినిపిస్తున్నాయి..మేము ఎవరితో పొత్తు లేము అని మాత్రం ఆ రెండు పార్టీలు చెప్పుకొచ్చాయి..అయినప్పటికీ ఆ పొత్తులే కాంగ్రెస్ ఓట్లను చీల్చి ఉంటుందనే వాదన కాంగ్రెస్ నుంచి బలంగా వినిపిస్తోంది...అంతేకాకుండా మొత్తం 28 వేల పైచిలుకు పైగా చెల్లని ఓట్లు పడగా అందులో ఒక్క కాంగ్రెస్ అభ్యర్థికే సుమారు 5 వేల పైచిలుకు పైగా చెల్లని ఓట్లు పడ్డట్లు సమాచారం.. ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థిపై గెలుపొందిన బీజేపీ అభ్యర్థికి వచ్చిన మెజారిటీ కూడా 5వేల పైచిలుకు పైగా మాత్రమే ఉండటం విశేషం. బీజెపి,కాంగ్రెస్,బీఆర్ఎస్ మూడు పార్టీలు ఎవరికి వారు లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకొన్నారనే విమర్శలు కూడా ఒకరిపై ఒకరు చేసుకున్నారు...

**కాంగ్రెస్ లో లీడర్ కరువయ్యాడు:**

కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో కొన్ని చోట్ల సరైన నాయకత్వం,లీడర్ లేకపోవడంతోనే పట్టభద్రుల కాంగ్రెస్ "చేయి"ఇచ్చారు అనే విషయం స్పష్టం అవుతోంది.. ఇక ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఇంచార్జిగా ఉన్న మంత్రి అందుబాటులో ఉండదు..జిల్లాలో ఎవరి దారి వారిదే దీంతో క్షేత్రస్థాయిలో కార్యకర్తల్లో సమన్వయం లోపించింది.అంతేకాకుండా జిల్లా డిసిసి అధ్యక్షుడు కేవలం తన నియోజకవర్గానికి పరిమితం అయ్యాడు..ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కూడా పెద్దగా కనిపించలేదనే ఆరోపణలు లేకపోలేదు..

జిల్లాలో కాంగ్రెస్ పునర్నిర్మాణంపై డిసిసి అధ్యక్షుడు దృష్టి పెట్టడం లేదు,క్యాడర్ ను కూడా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి.ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అంటీముట్టనట్లు వ్యవహరించడం చర్చకు దారితీస్తోంది.కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసిన నరేందర్ రెడ్డి కూడా 15 జిల్లాలోని 42 నియోజక వర్గాల్లో పార్టీలో నెలకొన్న పరిస్థితులు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి,నివేదికను కూడా అందజేస్తానని బహిరంగంగానే చెప్పడం,కాంగ్రెస్ లో ఉన్న విభేదాలకు మరింత ఆజ్యం పోస్తుంది.. కాంగ్రెస్ పార్టీకి కరీంనగర్ జిల్లాలో పటిష్టమైన నాయకత్వం అవసరమని స్పష్టం అవుతోంది..ఏది ఏమైనాప్పటికి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ గెలిచే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని చేజేతులారా జారా విడుచుకున్నట్లు స్పష్టం అవుతోంది...కాంగ్రెస్ లో

**అంతర్యుద్ధం కొనసాగుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.**

అధికారంలోకి వచ్చినా సంవత్సరం పాలనలోనే పట్టభద్రుల్లో ఇంత వ్యతిరేకత ఎలా వచ్చిందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి...కాంగ్రెస్ అధిష్ఠానం ఈ ఓటమిపై ఏవిధంగా స్పందిస్తుంది, భవిష్యత్ లో ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటుంది అనే విషయం తెలియాలంటే వేచి చూడాల్సిందే...

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన మున్సిపల్ కమిషనర్

ధర్మపురి ప్రభాతవార్త.

ధర్మపురి మున్సిపల్ కార్యాలయం లో గురువారం సాయంత్రం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి, ఓ తాత్కాలిక ఉద్యోగి నుండి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రూ .20 వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడంతో ఇట్టి సంఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. బాధితుడు పైడిపెల్లి మహేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మహేష్ గత నాలుగు సంవత్సరాల నుండి మున్సిపల్ కార్యాలయంలో పర్యావరణ ఇంజనీర్ గా తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా కమిషనర్ కొన్ని నెలల నుండి వేతనం చెల్లించే విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గతంలో తన వేతనం పెరిగిన సమయంలో వాటిని చెల్లించేందుకు రూ. 10 వేలు డిమాండ్ చేయగా వాటిని కమిషనర్ కు చెల్లించాడు. అలాగే మహేష్ కు 6 నెలల నుండి వేతనం పెండింగ్ లో ఉండగా తన వేతనం చెల్లించాలని కమిషనర్ ను ప్రతిరోజు వేడుకుంటుండగా, అందుకు కమిషనర్ ఏదో సాకులు చెప్తూ వాయిదా వేస్తున్నాడు. బుధవారం సదరు ఉద్యోగి మరోసారి తన వేతనం చెల్లించాలని, ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వేడుకోగా, వేతనం చెల్లించడానికి కమిషనర్ రూ. 20 వేలు డిమాండ్ చేశాడు. అందుకు విసుగు చెందిన మహేష్ బుధవారం ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, అధికారులు సూచించినట్లుగా గురువారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కు రూ. 20 వేలు లంచం ఇస్తుండగా, అంతకుముందే కార్యాలయం సమీపాన కాపు కాసిన ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తమ సిబ్బందితో కలిసి మున్సిపల్ కమిషనర్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కేసు నమోదు చేశారు. డీఎస్పీ వెంట ఇన్స్పెక్టర్లు తిరుపతి ,కృష్ణ కుమారులు ఉన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ విజయోత్సవాలు



కమలాపూర్, ప్రభాత వార్త:

రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడం గెలిచిన ఎమ్మెల్సీ స్థానలే నిదర్శనం అని బిజెపి శ్రేణులు అన్నారు. కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో బిజెపి విజయోత్సవాలు ఘనంగా జరిపారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం రాత్రి విజయోత్సవాలను గ్రామంలోని భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున సంబరాలు చేశారు. టపాసులు కాల్చి, స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

**జమ్మికుంటలో...**

జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీలు గెలవడంతో జమ్మికుంట గాంధీ చౌరస్తా లో బిజెపి నాయకులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రంగు భాస్కర చారి, ఆకుల రాజేందర్, మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, అప్పం మధు, కైలాసకోటి గణేష్, బచ్చు శివన్న, కొండ్ల నగేష్, మూకుంద సుధాకర్, కొండపర్తి ప్రవీణ్, మోడం రాజు, ఉడుగుల మహేందర్, పల్లెపు రవి, ఉడుగుల రవి, రాజేష్ ఠాకూర్, శ్రీపర్తి ప్రవీణ్, అఖిల్, రాము తదితరులు పాల్గొన్నారు.

# నైతికంగా విజయం టెక్నికల్ గా ఓటమి

మొదటి పేజీ తరువాయి..

సోషల్ మీడియాలో అవాస్తవమైన దుష్ప్రచారాలు చేశారన్నారు..ఎన్నికల్లో గెలుపు,ఓటములు సహజం కానీ అబద్దాలు, దుష్ప్రచారం చేయడం బాధాకరమన్నారు. ఎన్నో ఆలోచనలతో ముందుకు వచ్చాను,రాబోయే రోజుల్లో పట్టభద్రులకు అండగా ఉంటానని చెప్పారు.15 జిల్లాలోని 42 నియోజక వర్గాల్లో పట్టభద్రులు సంపూర్ణ మద్దతు ఇచ్చారన్నారు.మొదటి ప్రాధాన్యత ఓట్లలో 75వేల ఓట్లు వచ్చాయన్నారు..రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో 93531 ఓట్లు వచ్చాయన్నారు.

గత ఆరు నెలలుగా కష్టపడిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు,కార్యకర్తలతో పాటు అభిమానులు, అల్ఫోర్స్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా తన గెలుపు కోసం సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు,ఉత్తమ్ కుమార్,పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ఎమ్మెల్యేలు,కేసి వేణుగోపాల్,ఖర్గే,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ లతో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన తెలియజేశారు.సీపీఐ,విద్యార్థి సంఘాలు,కుల సంఘాలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.తనతో పాటు 6 నెలలుగా ఉన్న అల్ఫోర్స్ టీమ్ కి కూడా కృతజ్ఞతలు చెప్పారు.

అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఎడ్యుకేషన్ మంచిగా అందిస్తున్నానని తెలిపారు..కొంతమంది కావాలనే వాటిపై కూడా తప్పుడు ప్రచారం చేశారన్నారు.సోషల్ మీడియా లో అబద్దాలు ప్రచారం చేశారని స్పష్టం చేశారు.

**ఎన్నో ఆలోచనలతో ముందుకు వచ్చాను:**

పట్టభద్రుల సంపూర్ణ మద్దతు ఇచ్చారు,ఎన్నో ఆలోచనలతో ముందుకు వచ్చినట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో కింది స్థాయి శ్రేణులను సమన్వయ పరిచేందుకు లీడర్ అవసరం ఉందన్నారు.. 42 నియోజక వర్గాల్లో తిరిగాను అక్కడ ఉన్న ల్యాప్స్ ను పార్టీ అధిష్టానానికి నివేదిక రూపంలో త్వరలో అందిస్తానని చెప్పారు. తన గెలుపు కోసం మంత్రి శ్రీధర్ బాబు చాలా కష్టపడ్డారని అన్నారు.

**అధిష్ఠానానికి నివేదిక అందిస్తాను:**

అభ్యర్థి అని చూడకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం చాలా మంది పనిచేశారు.పార్టీ అధిష్ఠానం అవకాశం ఇస్తే కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ ను పటిష్ఠం చేస్తానన్నారు.పట్టభద్రుల ఇచ్చిన హామీలపై పోరాటం చేస్తానని వివరించారు.తనకి ఓటు వేసి మద్దతు తెలిపిన పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆందోల్ లో హైయెస్ట్ లీడ్ వచ్చిందన్నారు.

కరీంనగర్ టౌన్ లో లీడర్ లేక పర్యవేక్షణ కొరవడిందన్నారు..ఓట్లు తక్కువగా పోలైనట్లు తెలిపారు..మెదక్ జిల్లాలో మైనస్ అయిందన్నారు.ఆర్మూర్, నిజామాబాద్ లో లీడ్ వచ్చిందన్నారు.వరంగల్, హన్మకొండ లో రెండు మండలాలు ఉన్నపటికీ మంచి లీడ్ అల్ఫోర్స్ సిబ్బంది వల్ల వచ్చిందన్నారు.

**ఓటుపై అవగాహన అవసరం:**

పట్టభద్రులకు కూడా ఓట్లు ఎలా వేయాలో ఎలెక్షన్ పై అవగాహన అవసరం ఉందని స్పష్టం అయిందన్నారు. బిజెపి అభ్యర్థికి రెండవ ప్రాధాన్యత ఓట్లలో 50 శాతం ప్లస్ ఓట్లు రాకముందే గెలుపు ప్రకటించారన్నారు.మరి అటువంటప్పుడు ప్రాధాన్యతలు గుర్తించడం ఎందుకన్నారు. 1,2,3,4 ఇలా ప్రియరిటీలు ఎంచుకునే అవకాశం ఉన్నప్పటికీ ఫలితాలు ఎలా ప్రకటిస్తారు, అనే అంశాన్ని ప్రస్తావించారు. రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో కోట నిండాలి అంటే 1,11,172 ఓట్లు రావాలి కానీ, 12 వేలు తక్కువ ఉన్నప్పటికీ విజేతగా ప్రకటించారన్నారు. వీలైతే భవిష్యత్ లో ప్రాధాన్యత ఓట్లు లేకుండా, ఒకటే ఓటు వేసేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు.

# మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంద రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. వారి కుటుంబ సభ్యులను అతిథి బిల్డర్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, మల్లారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, దేశాయి పల్లె కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, కర్ర తిరుపతి రెడ్డి, సమ్మిరెడ్డి, కర్ర రాంగోపాల్ రెడ్డి, దావు రాజిరెడ్డి, గణేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి 22 లక్షల భీమా చెక్ అందజేత

ఓదెల ప్రభాతవార్త : ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన గ్యారవేణి శ్రీనివాస్ ఒక సంవత్సరం క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లో హరిపురం గ్రామ మాజీ సర్పంచ్ అయినా గుండేటి మధు ఏజెంట్ దగ్గర 65000 పాలసీ తీసుకున్నారు ఇటీవల కాలం లో ప్రమాదవాశాత్తు మృతి చెందిన గ్యార వేణి శ్రీనివాస్ ఆక్సిడెంటల్ క్లెయిమ్ కింద శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ ద్వారా 22,00000/ లక్షల రూపాయలనూ ఏక మొత్తం లో ఇచ్చి అదే విధంగా. నామిని అయినా గ్యార వేణి భూమక్కా కు నెలకు 9000/ రూపాయల చొప్పున పెన్షన్ 172 నెలలకు మొత్తం 37 లక్షల రూపాయలు ఆ కుటుంబం కు ఇవ్వడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో డెవలప్మెంట్ ఆఫీసర్స్ అయినా మాజీ ఎంపీపీ బాలాజీ రావు,కర్రె కుమారస్వామి,ఎరెవెల్లి రామారావు, ఒజ్జా శ్రీనివాస్ , మినుపల సాగర్ రావు, షబ్బీర్, సుమలత కంపెనీ ప్రతినిధులు. ఏజీఎం ఆట్లా సురేష్, ఆర్ ఎం. సతీష్, బ్రాంచ్ మేనేజర్స్ గుర్రం శివ, అనిల్, శివ, హరీష్, మహేందర్ కంపెనీ ఏజెంట్లు మాజీ ఎంపీపీ పాల రామ రావు,గడ్డం మహిపాల్ రెడ్డి, వర్ధినేని సంపత్ రావు, శీలం శంకర్, బైరి రవి, జంగా శ్రీనివాస్, భాస్కర్ రావు, తదితర ఏజెంట్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని ఆత్మహత్య

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. గోదావరిఖని రమేష్ నగర్కు చెందిన పల్లెర్ల యశోద (65) అనే వృద్ధురాలు గురువారం మధ్యాహ్నం ఇంట్లోని పూజ గదిలో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని వన్టౌన్ ఎస్ఐ భూమేష్ తెలిపారు. అదే కాలనీకి చెందిన మాశెట్టి కళావతి, ఆమె కోడలు అయిన మా శెట్టి రమ్యశ్రీ కలిసి ఇసుకరాయి విషయంలో పల్లెర్ల యశోదను నానా బూతులు తిట్టి, చేతులతో నెట్టి వేయగా, యశోద కింద పడిపోయింది. చుట్టూ పక్కల వారు వచ్చి యశోదను లేపి ఇంటికి పంపించగా, ఏడ్చుకుంటూ ఇంటికి వెళ్లిన యశోద కళావతి, రమ్యశ్రీ అందరి ముందు బూతులు తిట్టి నెట్టి వేయగా కింద పడటంతో ఆ అవమానం భరించలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని, ఈ మేరకు ఆమె కుమారుడు పల్లెర్ల రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మహిళాలు అన్ని రంగాలలో రాణించాలి

**-టీజీవో అధ్యక్షులు సమర్పన్**
**-డోర్స్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మహిళా దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు**

సిరిసిల్ల బ్యూరో, మార్చి 06, ప్రభాతవార్త :



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని టీజీవో అధ్యక్షులు సమర్పన్ మరియు డోర్స్ (డిస్టిక్ ఆఫీసర్స్ ఆఫ్ రాజన్న సిరిసిల్ల) జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి లు పిలుపు నిచ్చారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియం లో మహిళలకి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా పని చేస్తున్నారని అన్ని రంగాల్లో ముందుటున్నారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మాట్లాడుతూ మహిళలకి సమానమైన హక్కులతో పాటు ప్రత్యేకమైన చట్టాలను కూడా ప్రభుత్వం కల్పిస్తుందని వివరించారు గృహ హింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ చట్టం, నిర్భయ చట్టం, వంటి చట్టాల ద్వారా మహిళలు వారి యొక్క హింసల్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఎన్నో శాఖల ద్వారా వారికి సహకారం అందిస్తుందని తెలియజేయడం జరిగింది. మహిళలు ఏ సందర్భంలోనైనా లైంగిక ,మానసిక, శారీరక, ఆర్థిక వేధింపులను ఎదుర్కొంటున్నట్లయితే వారికి 181 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వైద్య, న్యాయం, పోలీస్, కౌన్సిలింగ్, షెల్టర్ వంటి సహాయాల్ని అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ప్రభుత్వం ప్రత్యేకమైన రిజర్వేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. మహిళలు ఆర్థికంగా ముందున్నడంవల్ల కుటుంబం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నిర్మల దేవి, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా, దేవిక సఖి ఇన్చార్జి విజయ, అనుపురం మహిళలు పాల్గొనడం జరిగింది... అలాగే ఈరోజు సఖి ఆధ్వర్యంలో నర్సింగ్ కాలేజీ కేంద్రంలోనూ మహిళలకు విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. అనంతరం మహిళా అధికారులకు సిబ్బందికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిరిసిల్ల ఆర్డీవో రాధా బాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మిషన్ భగీరథ ఈఈ జానకి, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు, డిఆర్ డి ఓ శేషాద్రి, మహిళా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో ఉన్న పదిమంది చీఫ్ సూపరింటెండెంట్ లకు, పదిమంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు జారీ చేసిన షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాలని కోరుతూ తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇంటర్ బోర్డు కార్యదర్శి, రాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గార్లకు గురువారం ఆన్లైన్ ద్వారా వినతిపత్రం సమర్పించినట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొట్టాల తిరుపతి రెడ్డి, అత్తినేని శ్రీనివాస్ గురువారం తెలిపారు. ప్రశ్నాపత్రాలను స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు మరియు సమాధాన పత్రాలను పరీక్షా కేంద్రాల నుండి పోస్ట్ ఆఫీస్ లకు ఫోర్ వీలర్ వాహనాలలో కాకుండా, త్రీ వీలర్ వాహనాలలో తీసుకెళ్లడం పట్ల జిల్లా కలెక్టర్ 20 మంది పరీక్షల నిర్వహణ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం విచారకరమైన విషయం అని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఒక సెషన్ డ్యూటీ నిర్వహించినందుకు గాను సి ఎస్ కు 352 రూపాయలు, డి వో కు 313 రూపాయలు రెమ్యూనరేషన్ గా బోర్డు చెల్లిస్తున్నదని...ఫోర్ వీలర్కు గాను 188 రూపాయలు చెల్లిస్తున్నదని వివరించారు. కానీ సొంత వాహనాలు లేని వారు ఫోర్ వీలర్ ని ఎంగేజ్ చేసుకోవాలంటే రోజుకు కనీసం 1000 రూపాయలు అవసరమవుతుందని, ఇది పరీక్షల నిర్వహణ సిబ్బందిపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మరియు పోలీస్ యంత్రాంగం జోక్యం చేసుకొని పరీక్ష కేంద్రాలకు క్లోజ్ ఎస్కార్ట్ వాహన సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

## హర్షం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమల్లె విజయం సాధించడంతో కొడిమ్యాల మండల బిజెపి నాయకులు స్థానిక అంగడి బజార్ ఆవరణలో గురువారం రోజున టపాసులు పేల్చి హర్షం వ్యక్తం చేస్తూ విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తమ వంతు మద్దతు తెలిపి విజయానికి కృషిచేసిన మండలంలోని ప్రతి ఓటర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేలుకొని అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి ఇచ్చిన హామీలు ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చల్ల శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇన్నోవా క్రిష్ట మూడు వాహనాలకు ఢీ

**శంకరపట్నం, ప్రభాతవార్త:**



కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో మూడు వాహనాలను ఢీ కొట్టి తల క్రిందులైన ఇన్నోవా క్రిష్ట గల వాహనము ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు శంకరపట్నం మండలం తాడికల్ శివారులో గురువారం వరంగల్ కు చెందిన భూపాల్ రెడ్డి ఇన్నోవా క్రిష్ట టీఎస్ 03 ఎఫ్జి 2555 కారులో కరీంనగర్లో బంధువుల పెళ్లి వేడుకలకు హాజరై తిరిగి కరీంనగర్ నుండి వరంగల్ రహదారి తాడికల్ గ్రామ శివారులో వాహనము అదుపుతప్పి బైకును, ప్యాసింజర్ ఆటోను, టాటా ఏసీ వాహనం ను ఢీ వాహనము తలక్రిందులైై కారులోని బెలూన్స్ ఓపెన్ కావడంతో అందులో ఉన్న శ్రీనివాస్ రెడ్డి సుష్మ సుజాత, మానస, రమాదేవిలకు గాయాలైనాయి. టాటా ఏసీ వాహనం రాజమల్లు కు చిన్నపాటి గాయాలు ద్విచక్ర వాహనదారుడు సతీష్,కు గాయాలు కాగా ప్యాసింజర్ ఆటో, డ్రైవర్ కు తలకు కాలుకు తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో కరీంనగర్ హాస్పిటల్ కు తరలించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లు పట్టివేత

**మంథనిరూరల్ ప్రభాతవార్త:**

మంథని మండలంలోని వెంకటాపూర్ గ్రామం వద్ద గురు వారం ఉదయం ఏలాంటి అను మతి పత్రాలు లేకుండా టీఎస్ 25 టి 6542, టీఎస్ 25 టి66 22, అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకొని టిప్ప ర్లలో ఇసుకను నింపిన జెసిబి



డ్రైవర్ ఓనర్ పై కూడా కేసు నమోదు చేయడం జరిగిందని మంథని ఎస్ఐ డి రమేష్ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## నకిలీ ఆయుర్వేదిక్ వైద్యుడు అరెస్ట్

**పట్టణ డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**

ఆయుర్వేద వైద్యం పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తి అరెస్ట్, రిమాండ్ కి తరలించినట్లు డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రానికి చెందిన అజయ్ అనే వ్యక్తి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో మోటర్ సైకిల్ పై సంచరిస్తూ పలు జిల్లాల్లోని గ్రామాలలోని అనారోగ్యానికి గురైన బాధితుల దగ్గరకు వెళ్లి వైద్యం చేస్తానని అమాయకమైన ప్రజలను మోసం చేశాడు. పక్షవాతం, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయని చెప్తూ ఆయుర్వేద వైద్య చికిత్స చేసి తగ్గిస్తాంఅంటూ నమ్మించి ఆయుర్వేద వైద్య కోసం వారివద్ద నుండి పెద్ద మొత్తంలో 10వేల నుండి 50 వేల వరకు డబ్బులు వసూలు చేసి మళ్ళీ వచ్చి వైద్యం చేస్తా అంటూ వెళ్లిపోయేవాడు . ప్రజలను మోసం చేస్తున్నాడు.తెలుగు రాష్ట్రాలలో గంభీరావుపేట్ మండలం లోని లింగాన్నపేట గ్రామనికి చెందిన కొడిమోజు లక్ష్మి దగ్గరికి వెళ్లి ఆమె భర్తకి పక్షపాతం ఉన్నదని తెలుసుకొని ఆమె ఇంటికి వెళ్లి ఆమెకి లేనిపోని మాయ మాటలు చెప్పి నీ భర్తకి పక్షపాతం నయం చేస్తా అని నమ్మించి ఆమె దగ్గర నుండి 20 వేల రూపాయలు ఫోన్ పే చేయించుకొని , కొత్త దుబాయి దుప్పటను తీసుకొని మళ్ళీ వస్తా ఇంకా కొన్ని మందులు తెస్తా అని నమ్మించి అక్కడి నుండి వెళ్లి పోయినాడు . వివిధ గ్రామాలలోని ప్రజలను నమ్మించి మొత్తం సుమారుగా 5 నుండి 6 లక్షల రూపాయలను మోసం చేశారని తెలిపారు. ఎవరైనా మోసం చేయడానికి గంభీరావుపేటలో తిరుగుచుండా పోలీసు వారు పెట్రోలింగ్ చేస్తుండగా పోలీసు వారికి అనుమానం వచ్చి పట్టుకొని విచారించగా తెలంగాణ రాష్ట్రంలో సుమారుగా 50 మందికి పైగా మోసం చేసాడని నిందితుడు ఒప్పుకున్నాడని తెలిపారు. నిందితుడిని రిమాండ్ కి తరలించడం జరిగిందని డిఎస్పీ తెలిపారు.నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించిన ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, పిసి శ్రీనాథ్ లను డిఎస్పీ అభినందించారు

## ప్రేమ జంట ఆత్మహత్య

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:**



కరీంనగర్ వావిలాలపల్లిలో గురువారం విషాదం చోటు చేసుకుంది. చొప్పదండి మండ లానికి చెందిన ఇద్దరు ప్రేమికులు ఆత్మ హత్య చేసుకున్నారు.. పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం.. చొప్పదండి మండలం చిట్యాల పల్లికి చెందిన కొండపర్తి అరుణ్ కుమార్ (24), అదే మండలం భూపాలపట్నంకు చెందిన నాంపెల్లి అలేఖ్య (22) గత కొంత కాలంగా ప్రేమలో ఉన్నారు. దగ్గరి బంధువులు కూడా అయిన వీరు అలేఖ్య తల్లి దండ్రులకు తమ ప్రేమ విషయాన్ని తెలిపారు. అయితే అలేఖ్య తల్లిదండ్రులు కొంత కాలం క్రితం అరుణ్ ఇంటికి వెళ్లి మీ అబ్బాయికి మా అమ్మాయిని ఇస్తామని ఆయన తల్లి దండ్రులను అడిగారు. అరుణ్ తల్లిదండ్రులు ఇప్పుడే పెండ్లి చేయమని చెప్పారు. అప్పటి నుంచి ఈ రెండు కుటుంబాలు కాస్త దూరంగా ఉంటున్నాయి. ఈ మధ్య అలేఖ్యకు వేరే సంబంధం చూసి పెండ్లి నిశ్చయం చేశారు. ఈ నేపథ్యంలో ఇద్దరు ప్రేమికులు మనస్థాపానికి గురయ్యారు. బుధవారం కాలేజీకి వెళ్లి సర్టిఫికెట్లు తెచ్చుకుంటానని భూపాలపట్నం నుంచి అలేఖ్య కరీంనగర్కు వచ్చి కరీంనగర్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ల్యాబ్ అసిస్టెంట్గా పని చేస్తున్న అరుణ్ వద్దకు వెళ్లింది.అక్కడి నుంచి ఇద్దరు కలిసి స్థానిక వావిలాలపల్లిలో అరుణ్ అద్దె గదికి వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారని కరీంనగర్ త్రీ టౌన్ సీఐ జాన్ రెడ్డి తెలిపారు. అరుణ్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.


**పాస్ పోర్ట్ పోయినది**

ఖదిజా తుల్ కుబ్రు, తండ్రి అబ్దుల్ షారుఖ్, గ్రా, మం, మనుగూరు జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం నా పాస్ పోర్ట్ నెం, డబ్ల్యూ 1363093, గలది తేదీ: 25/02/2025 రోజున గ్రా,మం, కొడిమ్యాల నుండి ఇంటికి వెళుతుండగా మార్గమధ్యం ఎక్కడో పడిపోయినది, దొరికిన వారు సెల్ నెం:99894 06598, ఖదిజా తుల్ కుబ్రకు సంప్రదించగలరు..

**పాస్ పోర్ట్ పోయినది**

ఆఫ్రిన్ సుల్తానా, భర్త ,అబ్దుల్ షారుక్ గ్రా, మం, మనుగూరు, జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం నా పాస్ పోర్ట్ నెం, డబ్ల్యూ 0603467 , గలది తేదీ 25/02/2025 రోజున గ్రా , మం, కొడిమ్యాల నుండి ఇంటికి వెళుతుండగా మార్గమధ్యం ఎక్కడో పడిపోయినది, దొరికిన వారు సెల్ నెం: 99894 06598 ఆఫ్రిన్ సుల్తానా కు సంప్రదించగలరు..

# పట్ట భద్రుల ఎమ్మెల్సీ విజయంతో రాయికల్ బిజెపి నాయకుల సంబరాలు

**రాయికల్ ప్రభాతవార్త :**



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ అఖండ విజయం సాధించిన సందర్భంగా స్థానిక గాంధీ చౌక్ వద్ద రాయికల్ బిజెపి పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియజేస్తూ టపాసులు కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీటీసీ ఆకుల మహేశ్,రాయికల్ పట్టణ ప్రధాన కార్యదర్శి బొడగం శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ మేధావి వర్గం టీచర్లు అందరూ బిజెపి వైపే ఉన్నారని ఈ విజయంతో ముందు స్థానికంగా జరిగే అన్ని ఎన్నికలలో విజయం సాధిస్తూ రాష్ట్రంలో రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి డబుల్ ఇంజన్ సర్కారుతో మోడీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి రాజశేఖర్ ,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సురతని బాగ్యలక్ష్మి కుర్మా మల్లన్న కన్వీనర్ లు సాయిరాజ్, సామల్ల సతీష్, కడార్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కునారపు భూమేష్ , ఓబీసీ మోర్చ అధ్యక్షులు తోపారపు ఆశన్న, సింగని సురేందర్ అల్లే నర్సయ్య సతీష్ , ,గిరిజన మోర్చ నాయకులు తిరుపతి నాయక్ మరియు సీనియర్ నాయకులూ మచ్చ నారాయణ బూత్ అధ్యక్షులు అ రవి కిరణ్,ఎల్లాగౌడ్, కంటే భూమేష్, కనుక ప్రభాకర్, పట్టణ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో మార్చి 2025 మాసంలో జన్మించిన పెన్షనర్ల కు సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 22 మంది పెన్షనర్లకు జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,సంఘ జిల్లా ప్రతినిధులు శాలువలు,పూలమాలలతో ,మెమోంటో లు అంద జేసీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం చేస్తామన్నారు. వచ్చే నెల చివరి నాటికి ఉద్యోగ విరమణ చేసిన వారికి టీ. ఈ. జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ కృషితో అన్ని బెనిఫిట్స్ అందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంవిజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి. సి. హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం. డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల



ఆశోక్ రావు, కే. సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, మహిళా నేతలు కరుణ, విజయలక్ష్మి, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షుడు వి. ప్రభాకర్ రావు, మల్యాల అధ్యక్షుడు ఎం. డి. యాకూబ్, కిషన్ రావు, మురళీదర్, సూర్యనారాయణ రాజు, ఎం. డి. ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్, నారాయణ, దేవేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా టీఎన్జీఒల సంఘం తరపున జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరినీ ఘనంగా సన్మానించి కానుకలు అందజేశారు. జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని మహిళా ఉద్యోగులందరికీ టీఎన్జీవో సంఘం ఎప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత, వారి హక్కుల పరిరక్షణ, మహిళా ఉద్యోగులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వివరిస్తూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నారని మహిళా ఉద్యోగులందరిని ప్రోత్సహిస్తూ వారికి టీఎన్జీవో సంఘం ఎల్లప్పుడు సహకరిస్తుందని కార్యక్రమానికి విచ్చేసిన మహిళా ఉద్యోగులందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా ఉద్యోగులు కూడా మాట్లాడుతూ వారి సంక్షేమానికి టీఎన్జీవోల సంఘం చేస్తున్న కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు యం. డి. వకీల్, టీఎన్జీవో నాయకులు మహమూద్, సాహెబ్ బాబు, రాజేందర్, రాములు, రాజేశం, మధుకర్, శ్రీనివాస్ స్వామి, హరి ప్రసాద్, ప్రమోద్, శరత్, చంద్రిక, మమత, కె. శైలజ, శ్రావణి, ఎం. శైలజ, విజయలక్ష్మి, రమ్య, అర్షియా నాజ్, ఆమని, అనుపమ, లలిత, రేఖ రాణి, కళ్యాణి, కవిత, ప్రియదర్శిని, జయసుధ, శ్రావణి, పద్మావతి, శ్రీలక్ష్మి, శైని మాత్యు, సువర్ణ, షౌకాతున్నిసా, సుమీరా పర్వీన్, సింధూజ, స్నేహ లత, ఉద్యోగులు పాల్గొన్నారు

## జిల్లా పరిధిలో

# సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( మార్చి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్. పి. సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసు లకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ ను సందర్శించిన కోనాపూర్ జడ్ పి హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ గ్రామం కండ్లపల్లి మోడల్ స్కూల్లో పీఎం శ్రీ ట్వినింగ్ ప్రోగ్రాం లో భాగంగా నిర్వహిస్తున్న సైన్స్ సర్కిల్ మ్యాస్ సర్కిల్ లాంగ్వేజ్ వరల్డ్ రూమ్ లైబ్రరీ అటల్ టింకరింగ్ ల్యాబ్ ఫిజిక్స్ ల్యాబ్ కెమిస్ట్రీ ల్యాబ్ బయాలజీ ల్యాబ్ కిచెన్ గార్డెన్ వర్మి కంపోస్ట్ గురించి జెడ్ పి హెచ్ ఎస్ సారంగాపూర్ మండలం కోనాపూర్ విద్యార్థులు తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు జడ్పీహెచ్ఎస్ కోనాపూర్ ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తపరిచారు ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సరితా దేవి వైస్ ప్రిన్సిపల్ నాగేష్ ఉపాధ్యాయులందరినీ ప్రశంసిస్తూ ఇంతటి అద్భుతమైన అవకాశాన్ని కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు

# జగిత్యాల వార్త



## బిఆర్ఎస్ గ్రామ శాఖ కమిటీల నియామకం

**జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:**



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో గురువారం మాజీ ఎంపిటిసి చిత్తారి స్వప్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ యూత్ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గ్రామ శాఖ అధ్యక్షులుగా తాండ్ర జలంధర్ ఉపాధ్యక్షులుగా చిత్తారి సురేష్ జాగిరి వినోద్ కందుల శేఖర్ యూత్ అధ్యక్షులుగా బొమ్మ కంటి రంజిత్ గౌడ్ ఉపాధ్యక్షులుగా బత్తుల నరేష్ లక్కం మహేష్ లతో పాటు పదిమంది కార్యవర్గ సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో అచ్చునూరి మధు కాటిపల్లి కిషన్ జాగిరి శ్రీనివాస్ నక్క వినోద్ కస్తూరి వినయ్ బండారి సంజీవ్ అరిగెల మహేష్ కొత్తూరి తిరుపతి కాటిపెల్లి స్వామి రెడ్డి భారత అంజయ్య హనుమండ్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జానపద గీతం పోస్టర్ ఆవిష్కరణ

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



యాడికి పోతున్నవే సుజాత జానపద గీతానికి సంబంధించిన పోస్టర్ ను ప్రముఖ సీరియల్ నటుడు ప్రభాకర్ గురువారం ఆవిష్కరించారు. జగిత్యాల లోని బాలాజీ థియేటర్ ఆవరణలో జరిగిన ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభాకర్ కూతురు దివిజా ప్రభాకర్, సినీ హీరో అభినవ మణికంఠ, దర్శకుడు ధనరాజ్ లెక్కల, గరుడవేగ అంజి, కళా శ్రీ అధినేత గుండేటి రాజు, ముక్కు అజయ్ తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల జిల్లాలో చిత్రీకరిస్తున్న జానపద గీతాలు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతున్నాయని ప్రభాకర్ అన్నారు. సాయి నిహాల్ మ్యూజిక్ ఛానల్ లో విడుదలైన యాడికి పోతున్నవే సుజాత జానపద గీతాన్ని ఆదరించాలని కోరారు.

## అత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలి

### కలెక్టరేట్ వద్ద ఆశాల నిరసన

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

జిల్లాలో అత్యాచారానికి గురైన ఆశా ఉద్యోగి బాధితురాలికి న్యాయం చేయాలంటూ జిల్లా కలెక్టరేట్ ముందు గురువారం ఆశా కార్యకర్తలు నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆశాలు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని ఒడ్డె లింగాపూర్ ఆశా కార్యకర్తపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆశ కార్యకర్తలకు భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిని పట్టుకుని చట్ట ప్రకారం శిక్షించాలని లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జగిత్యాల జిల్లాలోని వివిధ గ్రామాలనుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆశాలు కలెక్టరేట్ ముందు బైటాయించి ఆందోళన చేశారు. వైద్య సిబ్బంది, డాక్టర్లు స్వాతి లక్ష్మణ్, మాదేషి శిరీషా తదితరులు ఆశాల ఆందోళనకు మద్దతు తెలిపారు.



## బాధిత కుటుంబానికి 22 లక్షల భీమా చెక్ అందజేత

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన గ్యారవేణి శ్రీనివాస్ ఒక సంవత్సరం క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లో హరిపురం గ్రామ మాజీ సర్పంచ్ అయినా గుండేటి మధు ఏజెంట్ దగ్గర 65000 పాలసీ తీసుకున్నారు ఇటీవల కాలం లో ప్రమాదవాషత్తు మృతి చెందిన గ్యార వేణి శ్రీనివాస్ ఆక్సిడెంటల్ క్లైయిమ్ కింద శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ ద్వారా 22,00000/ లక్షల రూపాయలనూ ఏక మొత్తం లో ఇచ్చి అదే విధంగా. నామిని అయినా గ్యార వేణి భూమక్కా కు నెలకు 9000/ రూపాయల చొప్పున పెన్షన్ 172 నెలలకు మొత్తం 37 లక్షల రూపాయలు ఆ కుటుంబం కు ఇవ్వడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో డెవలప్మెంట్ ఆఫీసర్స్ అయినా మాజీ ఎంపీపీ బాలాజీ రావు,కర్రే కుమారస్వామి,ఎరవెల్లి రామారావు, ఓజ్జా శ్రీనివాస్ , మినుపల సాగర్ రావు, షబ్బీర్, సుమలత కంపెనీ ప్రతినిధులు. ఏజీఎం అట్లా సురేష్, ఆర్ ఎం. సతీష్, బ్రాంచ్ మేనేజర్స్ గుర్రం శివ, అనిల్, శివ, హరీష్, మహేందర్ కంపెనీ ఏజెంట్లు మాజీ ఎంపీపీ పాల రామ రావు,గడ్డం మహిపాల్ రెడ్డి, వర్ధినేని సంపత్ రావు, శీలం శంకర్, బైరి రవి, జంగా శ్రీనివాస్, భాస్కర్ రావు, తదితర ఏజెంట్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పదవుల నిర్వహణలో మహిళలే సమర్థవంతంగా రాణించగలుగుతారు

వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 06 ప్రభాతవార్త :

పదవుల నిర్వహణలో మహిళలే సమర్థవంతంగా రాణించగలుగుతారని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో గురువారం మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.భిక్షాలు అధ్యక్షతన ముందస్తు మహిళా దినోత్సవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి లు ముఖ్య అతిదిగా విచ్చేసి ప్రసంగించారు. విశ్వవిద్యాలయ అడ్మినిస్ట్రేషన్ లో మహిళా అధ్యాపకులు ఉన్నారని అందువలన మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. మహిళా అన్ని రంగాలలో రాణించాలని, మహిళా సాధికారత విద్య ద్వారానే సాధ్యం అన్నారు.విశిష్ట అతిదిగా విచేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళలు మల్టీ టాస్కర్స్ అన్నారు, మహిళ లు ధైర్యంగా, డైనమిక్ గా ఉండాలి అన్నారు, విజయానికి షార్ట్ కట్స్ లేవు అన్నారు, తెలివితేటల జాగ్రత్త గా వాడుకోవాలి అన్నారు, విజయ పథాన్ని ఎంజాయ్ చేయాలని అన్నారు, తల్లితండ్రులను మరువవద్దని అన్నారు, ప్రపంచాన్ని శాసించే స్థాయి కి భారతీయ యువత ఉందని అన్నారు, భారతీయ సంప్రదాయాలను, కట్టు బాట్లను గౌరవించాలి అన్నారు. విజయం ఒక మానసిక స్థితి అన్నారు. మరో అతిథిగా విచేసిన పాలక మండలి సభ్యులు డాక్టర్ బి. రమ మాట్లాడుతూ మహిళల్లో మానసిక స్థిరత్వం ముఖ్యం అన్నారు, టెక్నాలజీ అబివృద్ధి క్రమం లో చాల జాగ్రత్త వ్యవహరించాలి అన్నారు, విశ్రాంత తెలుగు విభాగ ఆచార్యులు ఆచార్య కాత్యాయనీ విద్మేహి మాట్లాడుతూ శ్రామిక వర్గాల పోరాట పలితమే మహిళా దినోత్సవం అన్నారు, సంఘటితం గా స్త్రీ వాద హక్కులను పరిరక్షించుకోవాలి అన్నారు, మహిళలు ప్రశ్నించేతత్వం పెంచుకో వాలి అన్నారు, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ టి. స్వప్న కన్వీనర్ గా వ్యవహరించారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థిని లు పాల్గొన్నారు.

## విద్యార్థులను జాగ్రత్తగా పరీక్షా కేంద్రాల్లో తరలించాలి

భూపాలపల్లి, మార్చి 06, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని11 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు మరియు 6 ఆదర్శ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న ఇంటర్మీడియట్ స్పెషల్ ఆఫీసర్లు , ప్రిన్సిపాల్ లతో అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి జూమ్ మీటింగ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు రవాణా చేయు సందర్భాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తప్పనిసరిగా ఒక ఉపాధ్యాయున్ని ఎస్కార్ట్ గా విద్యార్థులతో పంపాలని, దూర ప్రాంతం ఉన్న పాఠశాలలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీకి ఆదేశించారు. అలాగే విద్యార్థులు పరీక్ష వ్రాసి వచ్చిన తర్వాత ఆహార విషయాలలో శ్రద్ధ వహించాలని వారు సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజ్జన్న

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో పలు వివాహ శుభ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఓదెల గ్రామంలోని నూనెటి గీతారాణి సదానందం దంపతుల కుమార్తె వెన్నెల అల్లుడు మధుకర్ లను అలాగే క్యాతం లత సదానందం కూతురు వినీత అల్లుడు మహేష్. వివాహ శుభకార్యం లో ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గొని నూతన వధ్వారాలను ఆశీర్వదించినారు ఈ కార్యక్రమంలో అమ్ముల బిక్షపతి యాదవ్ బుద్దె పోశెట్టి గడి గొప్పుల సంతోష్ గొర్ల శ్రీనివాస్ చింతం వెంకటస్వామి ప్నేర బిక్షపతి పేరం కుమార్ తదితరులు పాల్గొన్నారు

## డిజిటల్ యుగంలో కేసుల ఆన్లైన్ ఫైలింగ్ అతిముఖ్యం

### కేసుల ఆన్లైన్ ఫైలింగ్ పై శిక్షణ

### జిల్లా జడ్జ్, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ నారాయణ బాబు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

నేటి డిజిటల్ యుగంలో ఆన్లైన్ లో కేసులను ఎలా ఫైల్ చేయాలి అనే అంశాల మీద జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో గురువారం శిక్షణ కార్యక్రమం జరిగింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యి సమావేశాల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డిజిటల్ లిటరసీ అనేది చాల ముఖ్యం అన్నారు. కేసుల ఈ ఫైలింగ్ విధానం తెలిసినప్పుడు దేశ వ్యాప్తంగా ఎక్కడైన కేసులను వేసుకునే వీలుంటుందని తెలిపారు. విలువైన సమయం, డబ్బులు పొదుపు అవుతాయని, మరియు ప్రయాణ భారం తగ్గుతుందని జడ్జి గారు అన్నారు. రిసోర్స్ పర్సన్లు అఖిల్ రెడ్డి, రవీందర్ రెడ్డి పి. పి. టి. ప్రెసెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, స్పెషల్ పి. పి. ఎన్. విష్ణువర్ధన్ రావు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ అక్షయ, న్యాయవాదులు ఆనంద రావు, కనపర్తి కవిత, రవీందర్ , రజినీకాంత్ , ఎన్. ప్రశాంత్, ములుగు కోర్టు న్యాయవాదులు, పాల్గొన్నారు.

## చైర్మన్ మా గోడు పాటించుకోరా

### మార్కెట్‌లోకి అనుమతించాలని రైతుల ధర్నా

మహబూబాబాద్ బ్యూరో , మార్చ్ 6,ప్రభాత వార్త :

రాష్ట్ర ప్రభుత్వం రైతే రాజు అని చెబుతూ మరో వైపు అందుకు భిన్నంగా వ్యవహరిస్తు అధికారులు రైతులను తీవ్ర ఇబందులకు గురి చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్కు రైతులు గురువారం తమ సరకులను తీసుకరాగా మార్కెట్ అధికారులు రేపు సెలవు ఉందని లోనికి అనుమతించక పోవడం తో రైతులు అగ్రహించి మార్కెట్ ఎదుట ధర్నాకు దిగారు. మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇప్పుడు మార్కెట్ బంద్ అంటే ఎలా అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కిలో మీటర్ మేర మిర్చి సరకు లోడు తో వచ్చిన వాహనాలు నిలిచి పోయాయి. సంవత్సర కాలంగా ఎన్నో అటుపోట్ల ను ఎదుర్కొని పంట పండించి తీరా మార్కెట్ కు తీసుకొస్తే మార్కెట్ బంద్ అంటూ తాళం వేయడం విడ్డురంగా ఉందని తాము దూర ప్రాంతాల నుండి వచ్చామని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కార్యదర్శి వివరణ : మిర్చి సరకు గురువారం అధికంగా రావడం తో మార్కెట్ యార్డ్ సరిపోక పోవడం, నిన్న మొన్న వచ్చిన సరకు కంట కాకపోవడం, మార్కెట్ లో స్థలం సరిపోక పోవడం తో గేటు కు తాళం వేశామని తెలిపారు.




## ప్లాస్టిక్‌ని నిషేధించి పర్యావరణాన్ని కాపాడండి

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



ప్లాస్టిక్ ని నిషేదించి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 202425 లో భాగంగా గురువారం పట్టణంలోని 2 వ వార్డ్ గాజులపేటలో ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వడం, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించడం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ.. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తను వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అందివ్వాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం జరిగిందని,ఎవరైనా ప్లాస్టిక్ వాడితే భారీ జరిమానా విధించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, మెప్మా టిఎంసి సోమిడీ శివ, అశోక్, వి నరేష్, ఆర్పీలు భయ్యా పద్మ, దాసరి లహరి ప్రజలు పాల్గొన్నారు

## ప్రజలు బిజెపి పాలన కోరుకుంటున్నారు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొమురయ్య లు విజయం సాధించడంతో..ప్రజలు బిజెపి పాలన కోరుకుంటున్నట్లు బిజెపి నాయకుడు కటకం వేణుగోపాల్ గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల రాష్ట్ర ప్రజలు బిజెపిని కోరుకుంటున్నారని, ఇక రాష్ట్రంలో వచ్చేది బిజెపి పాలనేనని, గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని నాశనం చేసిన బి ఆర్ ఎస్, ఇప్పుడు పరిపాలిస్తున్న కాంగ్రెస్ అన్ని విధాలుగా ప్రజాపాలనలో విఫలం చెందారని ఇక రాబోవు రోజుల్లో రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి బిజెపి నాయకుడేనని, విద్యార్థులు నిరుద్యోగులు సామాన్య ప్రజలు అందరూ బిజెపి పాలన కోరుకుంటున్నారని తెలిపారు.

## ఎల్ఆర్ఎస్ పై 25 శాతం రాయితీ కల్పన

### ఈనెల 31లోపు దరఖాస్తుదారులకు అవకాశం

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులకు ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీ అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్, పట్టణ ప్రణాళిక, పంచాయతి అధికారులతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ అధికారులు, పంచాయతిల పరిధిలో పంచాయతి అధికారులు సమన్వయంతో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియకు చెల్లించు మార్కెటింగ్ ఫీజు చెల్లిస్తే దరఖాస్తు దారులకు 25 శాతం రాయితి అవకాశం కల్పించినట్లు తెలిపారు. దరఖాస్తు దారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు దారులు ఎల్ఆర్ఎస్ సిటిజన్ యాప్ https://lrs.telangana.gov.in నుండి చెల్లింపు చేసిన దరఖాస్తు దారులకు మాత్రమే ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీ వస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# ప్రభుత్వం కనీస వేతనాలు జీవోల డ్రాఫ్ట్‌లను సవరించాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లో కనీస వేతనాల జీవోలను పెట్టుబడిదారులకు, యజమాన్యాలకు అనుకూలంగా షెడ్యూల్డ్ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు నష్టం చేసే విధంగా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని నిరసిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల జీవోల డ్రాఫ్టులను సవరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ అన్నారు. కలెక్టరేట్ ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను హరించే విధంగా కార్మికుల కష్టాన్ని పెట్టుబడిదారులు యజమాన్యాలకు దోచిపెట్టే విధానాలను అవలంబిస్తున్నాయని మండిపడ్డారు. ఒకవైపు కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల హక్కులను హరించే విధంగా పెట్టుబడిదారులకు ,యజమాన్యాలకు అనుకూలంగా 4 లేబర్ కోడ్లను తీసుకురావడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న గత ప్రభుత్వాలు ప్రస్తుత ప్రభుత్వం కూడా కార్మికుల కష్టాన్ని యాజమాన్యాలకు దోచిపెట్టే విధంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. గత 12 సంవత్సరాల నుండి ఎలాంటి వేతనాల పెంపు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి వేతనాల పెంపు లేకుండానే కార్మికులకు నష్టం చేసే విధంగా షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ కనీస వేతనాల జీవోల డ్రాఫ్ట్ నోటిఫికేషన్లను విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల డ్రాఫ్ట్ నోటిఫికేషన్ లను సవరించి కనీస వేతనం 26,000 నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జిందం కమలాకర్ , బెజుగం సురేష్ , బత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కాలువ పనులు పూర్తి చేసి తక్షణమే నీరందించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:

రంగనాయక సాగర్ నుండి నిర్మిస్తున్న 11/6 కాలువ పనులను పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ పేర్కొన్నారు. మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో గత నాలుగు రోజుల నుండి చేస్తున్న రైతుల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని గురువారం సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాళేశ్వరం ప్యాకేజీ 11/6 కాలువ నిర్మాణంలో భాగంగా భూసేకరణ చేసి నిర్లక్ష్యంగా వదిలి పెట్టడం వల్ల మండలంలోని నాలుగు గ్రామాలు మరియు తంగళ్లపల్లి మండలంలోని ఎనిమిది గ్రామాల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. కాలువ నిర్మాణం పూర్తి చేస్తే 9 వేల 500 ఎకరాల వ్యవసాయ భూమి సస్యశ్యామలమవుతుందని అన్నారు. భూసేకరణ పూర్తి స్థాయిలో చేసిన కూడా బాధిత రైతాంగానికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దాదాపు 3 కోట్ల రూపాయలు ప్రభుత్వం వెంటనే విడుదల చేసి నిర్మాణ పనులు ముమ్మరం చేయాలని కోరారు. ఈ కాలువ సమస్య రెండు నియోజకవర్గాలకు సంబంధించిన విషయం కావడం వల్ల ఏ ఎమ్మెల్యే కూడా పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మరియు సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ లు స్పందించక



పోవడం బాధా కరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేని పక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సయ్య, జవ్వాజి విమల, నాయకులు రాయమల్లు, గురిజాల శ్రీధర్, అశోక్, ప్రభాకర్, మధు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన

ముస్తాబాద్ -పభాతవార్త:



ముస్తాబాద్ మండలం మోహిని కుంట గ్రామంలో విశ్వకర్మ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో నూతన ముత్యాల పోచమ్మ ఆలయ నిర్మాణం చేపట్టి ముత్యాల పోచమ్మ అమ్మవారి నూతన ప్రతిష్ట మహోత్సవాలు మూడు రోజులపాటు కనుల పండుగ గురువారం రోజున అమ్మవారి విగ్రహ ప్రతిష్ట పూర్ణాహుతి హోమం ప్రత్యేక పూజలు చేసి విశ్వకర్మ సంఘ సభ్యులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు . శుక్రవారం సాయంత్రం ముత్యాల పోచమ్మ తల్లికి బోనాలు తీస్తున్నట్లు నిర్వాహకులు శివకుమార్ తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం

కోల్ బెల్ట్, మార్చి 06, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఒకటవ గని టెండల్ కార్మికుడుగా పనిచేస్తున్న భరత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా ఆత్మీయత సేవా సొసైటి ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక సుభాష్ కాలనీ లోని అమృత వర్షిణి వృద్ధాశ్రమములో వృద్ధులకు అన్నదానం చేసి, ఆక్వా వాటర్ ప్యూరిఫైడ్ మిషన్ ని ఆశ్రమమునకు బహుకరించారు.

## తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుంది

### భాజపా మండల అధ్యక్షులు మెరుపు అంజాగౌడ్

ముస్తాబాద్, మార్చి 06 ప్రభాతవార్త:



మండల కేంద్రం కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజాంబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాజపా అభ్యర్థి అంజిరెడ్డి. గెలుపొందడంతో బిజెపి మండల అధ్యక్షులు మెరుగు అంజి గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు కార్యకర్తలు టపాసులు కాల్చి స్వీట్లు పంపించేసి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలో నరేంద్ర మోడీ కిషన్ రెడ్డి బండి సంజయ్ సారథ్యంలో టీచర్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాజపా అభ్యర్థులు విజయం సాధించడం పట్ల ఉపాధ్యాయులకు పట్టభద్రులకు రుణపడి ఉంటామని రానున్న స్థానిక ఎలక్షన్లో అధికారంలోకి వస్తామని గల్లీ నుంచి ఢిల్లీ దాకా ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని తెలంగాణలో బిజెపి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మెరుగు అంజ గౌడ్ అధికార ప్రతినిధి మల్లారం సంతోష్ రెడ్డి. నియోజకవర్గ ఇన్చార్జ్ కరెడ్ల మల్లారెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్ సౌల్ల క్రాంతి. మీసా సంజీవ్. శ్రీనివాసరావు. చిగురు వెంకన్న . కొల్ల కృష్ణ . వరి వెంకటేష్. గిరిధర్ రెడ్డి ఎదునూరి గోపి..సుద్దాల స్వామి. శ్రీకాంత్. రాజిరెడ్డి. సత్యం. కార్తీక్ రెడ్డి. రమేష్. మీసా స్వామి. బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భాజపా నాయకులు

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో గురువారం రోజు భారతీయ జనతా పార్టీ కార్యకర్త అన్నారపు శేఖర్ కుమార్తె వివాహ వేడుకలో మండల నాయకులు కార్యకర్తలతో కలసి నూతన వధువరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి ఇట్టి కల్యాణ వేడుకలో మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్, ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, మాడుగుల లక్ష్మిరాజాం, లింబద్రి, బోడ వెంకట్, బానోత్ శ్రీనివాస్ నాయక్, భట్టు పిర్యా నాయక్,పోతరం నరేష్,మోహన్, ముస్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి క్రాంతి తదితరులు పాల్గొన్నారు

## వీర్నపల్లిలో అంజిరెడ్డి విజయోత్సవ సంబరాలు

వీర్నపల్లి ప్రభాత వార్త:



భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల గ్రాడ్యూయట్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపొందిన సందర్భంగా వీర్నపల్లి భాజపా మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం రోజు కార్యకర్తలు టపాసులు, బాణ సంచాలు పేల్చి, స్వీట్ల పంపిణి చేసి స్థానిక అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్తూపం వద్ద విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పిట్ల నాగరాజు, మాడుగుల లింబద్రి, భట్టు పిర్యా, బానోత్ శ్రీను,నరేష్, బోడ ప్రవీణ్, వెంకటి, గజన్, తిరుపతి,కంటం రవి, బానోత్ రాజు, తదితరులు పాల్గొన్నారు

## జ్యోతి బీఈడీ కాలేజీ వార్షికోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:




పట్టణంలోని జ్యోతి బిఈడి డిఈడి కాలేజీ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం కాలేజీ వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు రాబోయే నోటిఫికేషన్లలో ప్రభుత్వ ఉద్యోగాలకు పొందాలని ఆకాంక్షించారు.

# భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి క్షేత్రంలో కొద్ది రోజుల్లో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని గురువారం



లక్షణ్ కుమార్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. బ్రాహ్మణ సంఘం పక్కన గల యాగశాల స్థలంలో మొదటిసారిగా స్వామివారి కళ్యాణం నిర్వహిస్తుండగా, అట్టి స్థలాన్ని ఆయన సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఆగమ శాస్త్ర పండితులు, వేద పండితులు సూచన మేరకు స్వామి వారి కళ్యాణాన్ని యాగశాల స్థలం వద్ద నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు భక్తులు గత సంవత్సరం కంటే అధిక సంఖ్యలో హాజరవుతారని, అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# మూత పడిన చెక్కర ఫ్యాక్టరీలను వెంటనే పున రుద్ధరించాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



మూత పడిన చెక్కర ఫ్యాక్టరీలను వెంటనే పున రుద్ధరించాలి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి అన్నారు గురువారం జగిత్యాల పట్టణం లోని తహసిల్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ రైతు మరియు విద్యార్థి వ్యతిరేక విధానానికి నిరసనగా నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూములను ఇతర అవసరాలకు మళ్లించకూడదనీ అన్నారు. కేంద్రీయ నవోదయ విశ్వవిద్యాలయానికి వెంటనే భూములను కేటాయించాలిని పేర్కొన్నారు. హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలిని మూత పడిన చెక్కర ఫ్యాక్టరీలను వెంటనే పునరుద్ధరించాలిని డిమాండ్ చేసారు. బి.సి కులస్తుల రిజర్వేషన్లో అన్య మతస్తులను చేర్చకూడదుని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు నశించాలిని అన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువల తిరుపతి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, పిల్లి శ్రీనివాస్, జగిత్యాల నియోజకవర్గం, ధర్మపురి నియోజకవర్గ మండల అధ్యక్షులు జిల్లా మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అంజిరెడ్డి గెలుపు పట్ల
# బీజేపీ నేతల సంబరాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఉమ్మడి కరీంనగర్ఆదిలాబాద్నిజామాబాద్మెదక్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిన్నమెల్ అంజిరెడ్డి విజయం సాధించిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు గురువారం బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బోగ శ్రావణి ,జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువల తిరుపతి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జగిత్యాల్ పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్,పిల్లి శ్రీనివాస్, జగిత్యాల్ నియోజకవర్గం మరియు ధర్మపురి నియోజకవర్గ మండల అధ్యక్షులు మరియు జిల్లా మండల పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి బీఈడీ
# కాలేజీ వార్షికోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

పట్టణంలోని జ్యోతి బిఈడి డిఈడి కాలేజీ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం కాలేజీ వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు రాబోయే నోటిఫికేషన్లలో ప్రభుత్వ ఉద్యోగాలకు పొందాలని ఆకాంక్షించారు.

## రైల్ హాల్టింకు కృషి చేసిన
# ఎంపీ వంశీకృష్ణకు పాలాభిషేకం

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలం ఓదెల రైల్వే స్టేషన్లో గడ్డం వంశీకృష్ణ కు పాలాభిషేకం చేసిన నాయకులు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం కరోనా టైం లో కాజీపేట టు అజ్ని ప్యాసింజర్ ను నిలిపివేయడంతో ఆ యొక్క నిలిపివేసిన పాసింజర్ ను పునర్నిర్మాణం కొరకు గడ్డం వెంకటస్వామి కుమారుడైన గడ్డం వివేక్ కొడుకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆద్వర్యం లో ఢిల్లీ పార్లమెంటు కార్యక్రమంలో రైల్వే శాఖ మంత్రివర్యులైన అశ్విని వైష్ణవ్ కు గత కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నం చేసిన గత ప్రభుత్వం ఇప్పటి ప్రభుత్వ నాయకులు మంత్రులు పట్టించుకోకపోవడం వలన ఇప్పుడు గడ్డం వంశీకృష్ణ చొరువతో ప్యాసింజర్ ప్రారంభించడంతో గడ్డం వంశీకృష్ణ కృషి ఫలించినందుకు ఓదెల మండల లోని కోలనూరు, పొత్కపల్లి ,ఓదెల గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపి పాలాభిషేకం చేశామని అదేవిధంగా వంశీకృష్ణ కు ఈ ప్రాంత ప్రజలకు, వరంగల్ జమ్మికుంట హైదరాబాద్ పోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ రైలు మార్గం నుండి నడిచే ట్రైన్స్ తిరుపతి ఎక్స్ప్రెస్,, కాగజ్నగర్ ఎక్స్ప్రెస్ రైళ్ల ను ఆపుదలకు కృషి చేయాలని గత 15 16 ,,20 సంవత్సరాల క్రితం జనతా ఎక్స్ప్రెస్ ఓదెల రైల్వే స్టేషన్ లో ఓపెనింగ్ నుండి ఒక 10 సంవత్సరాలు నడిచింది కావున ఓదెల మల్లిఖార్జున స్వామి వారిని దృష్టిలో పెట్టుకొని ఎక్స్ప్రెస్ రైళ్ల హాల్టింకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ ను కోరినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, అల్లం సతీష్, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, పలకల సాగర్ రెడ్డి, అల్లివెల్లి రవీందర్ రెడ్డి, పలకల కరుణాకర్ రెడ్డి ,శ్రీమంతుల సదానందం,తూడి సమ్మయ్య ,కృష్ణ ,బత్తుల సతీష్ తూడి రాజయ్య,, ఆసరి ఎర్రయ్య,, మాటేటి సతీష్, మాజీ ఎంపీటీసీ వీర వేణి శంకరయ్య వివిధ గ్రామ ప్రజలు ప్రయాణీకులు పాల్గొన్నారు



## ఇంటర్ పరీక్ష కేంద్రాలను
# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్,ఎస్పీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు గురువారం సిరిసిల్ల పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులను సందర్శించి, పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఎంత మంది హాజరు. గైర్హాజరు అయ్యారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు కలిసి తనిఖీ చేశారు. ప్రతీ గదిని సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

## ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన
# జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :



జగిత్యాల జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ లో భాగంగా ఈవీఎం గోడౌన్ ను గుర్తింపు పొందిన జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల నాయకులు మరియు అదనపు కలెక్టర్ బి.ఎస్ లత కలిసి సందర్శించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డిఓ మధు సుధన్, ఎమ్మార్వో రాంమోహన్ పాల్గొన్నారు.

## కోరుట్ల సమస్యలను
# పరిష్కరించాలని ఆర్డీవో కు వినతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల ప్రజల అకాంక్షలు నేరవేర్చడంలో పాలకులు పరిపూర్ణత ప్రదర్శించాలని సమస్యల పరిష్కారం లో జాప్యం చేయకుండా తగు సమయంలో న్యాయం చేయాలని కోరతూ కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ నేత, జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆర్డీవో ను కోరారు. గురువారం కోరుట్ల లో ఆర్డీవో ను కలిసి పలు అంశాలపై వినతి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత కలిగిన నిరుపేదలకు ఇండ్ల సౌకర్యం కల్పించాలని, చెరువులు, కుంటలు కాపాడాలని కబ్జా స్థలాలు పరిరక్షించేందుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు చెన్న విశ్వనాథం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, నాయకులు ఇట్యాల రాజేందర్, ముజాయిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్,బిజెపి చీకటి ఒప్పందం

## కాంగ్రెస్ అభ్యర్థికి అండగా నిలిచిన పట్టభద్రులు

## కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపి చీకటి ఒప్పందం చేసుకున్నాయని, కేసులకు భయపడే కెసిఆర్ బిజెపికి మద్దతు ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. ఎన్నికల్లో బిజెపి కోట్లాది రూపాయలను వెదజల్లి ధన ప్రవాహంతోనే గెలిచిందని విమర్శించారు. గురువారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీకి భయపడే బిజెపితో కేసీఆర్ చీకటి ఒప్పందం చేసుకొని, లోపల నుంచి మద్దతు ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలువద్దనే దురుద్దేశంతోనే బీఆర్ఎస్ బిజెపి ఒకటయ్యాయన్నారు. కేసుల నుంచి బయటపడదందుకే కేసీఆర్ కొత్త నాటకం ఆడారని, చేసిన పాపం ఊరికే పోదని చెప్పారు. నరేంద్ర మోడీ ఎక్కడ తమ కుటుంబాన్ని ఇబ్బందులు పాలు చేస్తాడని భయంతోనే కెసిఆర్ బిజెపికి సపోర్ట్ ఇచ్చారని మండిపడ్డారు. బిజెపి నేతలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కోట్లాది రూపాయలను విచ్చలవిడిగా వెదజల్లారని ఆరోపించారు. ఆ పార్టీ రోజు రోజుకు ఆదరణ కోల్పోతున్నదని, ప్రజలు నమ్మడం లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నిరుద్యోగులకు పదేళ్ల కాలంలో ఎన్ని ఉద్యోగాలు కల్పించారు వారికి ఏం న్యాయం చేశారు బిజెపి నేతలు ఆత్మవంచన చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి పిట్టకథలు చెప్పుకుంటూ కాలం వెళ్ళదిస్తున్నారు తప్ప గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించలేక పోయారని మండిపడ్డారు. దమ్ముంటే బిజెపి నేతలు కేంద్ర ప్రభుత్వం 11 ఏళ్ల కాలంలో నిరుద్యోగులకు ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందో వెల్లడించాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే 55, వేల ఉద్యోగాలను కల్పించి నిరుద్యోగుల కు అండగా ఉంటున్నదని, నిరుద్యోగుల పక్షపాతిగా తమ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి అండగా నిలిచిన నిరుద్యోగులు, ఉద్యోగులు, పట్టభద్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నరేందర్ రెడ్డి గెలుపు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబుతో పాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ఎంతో కష్టపడి పని చేశారన్నారు. వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు నిరంతరం అండగా ఉంటుందని రాజేందర్ రావు అన్నారు.

# హుజురాబాద్ లో పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఎంఈవో

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో జరిగే పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను గురువారం హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ సందర్శించి తనిఖీలు చేశారు. ఈ నెల 6 నుండి 15 వరకు పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షల నిర్వహణ ప్రభుత్వం చేస్తున్నందున ఆయా పరీక్షలు జరుగుతున్న తీరును ఆయన పట్టణంలోని వివిధ పాఠశాలలను సందర్శించి తనిఖీలు చేశారు. విద్యార్థులకు పరీక్షల సమయంలో ఎలాంటి ఏర్పాటు ఆయా పాఠశాలలు చేశాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష సమయం కూడా ప్రభుత్వం సూచించిన సమయంలోనే నిర్వహించాలని అన్నారు. ప్రీ ఫైనల్ పరీక్షల ముందే ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పిల్లలకు మధ్యాహ్న భోజనం అందేలా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పాఠశాల పదవ తరగతి విద్యార్థులు ప్రీ ఫైనల్ పరీక్షలు రాయడానికి అనుకూలమైన వసతులు ఏర్పరచాలని అన్నారు.



# కిట్సోజెన్ - 25 పోస్టర్ ఆవిష్కరణ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈ నెల 20, 21వ తేదీల్లో జరిగే కిట్సో జెన్ - 25 కార్యక్రమం గురువారం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ గుడికల్ సతీష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ శంకర్, కళాశాల రిజిస్టర్ డాక్టర్ వి. రాజేశ్వరరావు, ఉత్సవ సమన్వయకర్తలు డాక్టర్ సునీత, రాజు, ఐవి నరేష్, విజేందర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గెలిపుతో బిజెపి నాయకుల సంబరాలు

శంకరపట్నం, ప్రభాత వార్త

ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి,ఘన విజయం సాధించడంతో గురువారం శంకరపట్నం మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా



సంబరాలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, టపాకాయలు కాల్చి మోడికి మద్దతుగా నినాదాలు చేశారు. భాజాపా నాయకులు ఉత్సాహంతో నృత్యాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమీర్ రెడ్డి,నాయకులు రాసమల్ల శ్రీనివాస్, నిమ్మశెట్టి సంపత్, బిజిలి సారయ్య, కనకం సాగర్, మందాడి జగ్గరెడ్డి, పడాల వెంకటలక్ష్మి, జంగ జైపాల్, చుక్కల శ్రీకాంత్, చెర్ల శ్రీనివాస్, పెసరి వీరార్జున్, బొజ్జ సాయిప్రకాష్, దాసరి సంపత్, జానపట్ల రాజిరెడ్డి, సుదగోని శ్రీనివాస్, బోడ తిరుపతి రెడ్డి, పోతునూరి రాజు, కొండల్ రెడ్డి, వెంగల ప్రవీణ్, రాజేందర్, ప్రశాత్, మెడిశెట్టి రాజేష్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

# భవితలో " సలహాలు సూచనల పెట్టె

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం లోని ఎల్ యం డి కాలనీ, మహాత్మానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం సలహాలు సూచనలు పెట్టెను సంతకం, సీల్ చేసి జిల్లా సెక్టోరియల్ అధికారి అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి సంయుక్తంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం లోని వ్యక్తులు భవిత అభివృద్ధి కోసం సలహాలు సూచనలు ఇచ్చి భవిత అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. కార్యక్రమం లో ఐ ఈ ఆర్ పి లు రాపర్తి గణేష్, పద్మ, ఉపాధ్యాయులు భూలక్ష్మి, ఫిజియోథెరఫిస్ట్ విజయలక్ష్మి పాల్గొన్నారు.



# గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## -- బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్

వీణవంక, ప్రభాత వార్త:

గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పేర్కొన్నారు. వీణవంక మండల పరిధిలోని బేతిగల్ గ్రామంలో జరుగుతున్న భూలక్ష్మి - మహాలక్ష్మి, బొడ్రాయి సహిత పోచమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరిని కంటికి రెప్పలా కాపాడుకునే గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమ పూజలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని, గ్రామంలోని ప్రజలందరూ పండగకు రావడం వలన గ్రామమంతా సందడిగా ఉందని అన్నారు. శ్రమ తీసుకుని ఇంతటి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న కమిటి సభ్యులను అభినందించారు. ప్రతిష్ఠ మహోత్సవానికి తన వంతు సహకారంగా రూ. 2 లక్షలను ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బేతిగల్ గ్రామశాఖ కాంగ్రెస్ నాయకులు, వీణవంక మండల నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో





# కరీంనగర్ వార్త

# దన్గర్వాడీ పాఠశాల విద్యార్థిని పరామర్శించిన కలెక్టర్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ మంకమ్మతోటలోని దన్గర్వాడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతూ కోతి వస్తుందన్న భయంతో మొదటి అంతస్తు నుంచి దూకిన బాలుడిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం పరామర్శించారు. కొద్ది రోజుల క్రితం ధన్గర్ వాడి పాఠశాల 8వ తరగతి



విద్యార్థి రఘువర్ధన్ పాఠశాలలో ఉండగా కోతి రావడంతో మొదటి అంతస్తు నుంచి కిందకి దూకాడు. దీంతో అతడి కాలి ఎముకలు విరిగాయి. కొద్దిరోజులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందాడు. కలెక్టర్ పమేలా సత్పతి బాలుడిపై ప్రత్యేక శ్రద్ధ చూపి కరీంనగర్ లో మెరుగైన చికిత్స ఇప్పిస్తున్నారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రఘు వర్ధన్ తో మాట్లాడారు. భయం వీడాలని, బాగా చదువుకోవాలని సూచించారు. అవసరమైన పుస్తకాలు తెప్పిస్తానని చెప్పారు. అనంతరం ఆసుపత్రిలో త్వరలో ప్రారంభించనున్న క్రిటికల్ కేర్ విభాగాన్ని సందర్శించారు. ఈ భాగంలో రోగుల కోసం ఏర్పాటు చేయబోయే సౌకర్యాలు పట్ల ఆస్పత్రి సూపరింటెండెంట్ కు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ ఎంఓ డాక్టర్ నవీనా ఉన్నారు.

# ఏఐటీయూసీ మహాసభ ను విజయవంతం చేయాలి

శంకరపట్నం, ప్రభాతవార్త

ఈనెల 16 న తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ మహాసభ బద్దం ఎల్లారెడ్డి భవన్ కరీంనగర్ లో జరగనున్న మహాసభను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య పిలుపునిచ్చారు. గురువారం శంకరపట్నం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు గన్నవరం రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్, సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమట్ల సమ్మయ్య హాజరవుతారు. శంకరపట్నం మండల కేంద్రంలోని బిల్డింగ్ కన్స్ట్రక్షన్ యూనియన్ సభ్యులు కార్మికులు భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కన్నం సదానందం, గోదారి లక్ష్మణ్, మహేశ్వర్, రాజయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.



# ఉభయ రాష్ట్రాల వయోజన విద్య విశ్రాంతి ఉద్యోగుల ఆత్మీయ సదస్సు.

## . ఈ నెల 9, 10 తేదిలలో.. విస్తృతమైన ఏర్పాట్లు..

## ప్రముఖులకు ఆహ్వానాలు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో అనేక రకాల ప్రభుత్వ ఉద్యోగ శాఖలు గ్రామస్థాయి నుండి రాష్ట్ర, దేశ రాజదానిల వరకు పలు శాఖలలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు, పాలక ప్రభుత్వాలకు చేదోడు.. వాదోడుగా, సందానకర్తలుగా విద్య, ఇతర అభివృద్ధి, సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందిస్తుంటారు. అందులో లక్షలాది మంది ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తుంటారు. అందులో భాగంగానే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాదించాలంటే ఆ దేశ ప్రజలు సంపూర్ణ అక్షరాస్యులు అయినప్పుడే, పాలక ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని, ప్రగతిపథంలో ముందుకుసాగుతారు. మొట్టమొదటగా సంపూర్ణ అక్షరాస్యత కోసం భారతదేశంలోని నలుమూలాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు అనేక రూపాలలో సంపూర్ణ అక్షరాస్యతను సాదించేందుకు ఫార్మల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా, 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయస్సు ఉన్న నిరాక్షరాస్యులైన స్త్రీలను, పురుషులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు నాటి నుండి నేటి వరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వయోజన విద్యాశాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల కృషి అంత ఇంత కాదు. వారి కృషిని పాలకప్రభుత్వాలు నేటికి కొనియాడుతూ, ఆ శాఖ ఆధ్వర్యంలో దేశంలో సంపూర్ణ అక్షరాస్యత సాదించేందుకు ఇంక ఈ పథకాలు కొనసాగుతున్నాయి. వయోజన విద్యశాఖలో పనిచేసిన వేలాది మంది ఉద్యోగులు పదవి విరమణ పొంది, వారి అనుభవాలను నెమరువేసుకునేందుకు నాటి ఉమ్మడి రాష్ట్రం నుండి కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం వరకు గడిచిన 40 సంవత్సరాల కాలంలో వయోజన విద్యా శాఖలలో పలు హోదాలలో అటెండర్ మొదలుకుని, రాష్ట్ర డైరెక్టర్ స్థాయి వరకు పనిచేసిన వయోజన విద్య విశ్రాంతి ఉద్యోగులు, 2002లో ఆ ంధ్రప్రదేశ్, తెలంగాణ వయోజన విద్య విశ్రాంతి ఉద్యోగుల సంఘాన్ని ఏర్పాటు చేసుకుని, నాలుగు సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్రం యాదగిరిగుట్టలో రెండు రోజుల పాటు నాడు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. తిరిగి రెండోవ ఆత్మీయ సమ్మేళనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపటణంలోని ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంగణంలో ఈ నెల 9, 10 తేదిలలో ఘనంగా నిర్వహించడానికి గత రెండు మాసాలుగా విస్తృతంగా ఏర్పాట్లు జరిగిపోయాయి. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఉభయ రాష్ట్రాలకు చెందిన వయోజన విద్య విశ్రాంతి ఉద్యోగ సంఘం నాయకులు మాజీ డైరెక్టర్ యం అమ్మాజీరావు, పి కురుమేశ్వర్‌రావు, వి శేషుకుమార్, ఎ నాగేశ్వర్‌రావులు నిర్వాహక ఏర్పాట్లు చేస్తుండగా, తెలంగాణ రాష్ట్రం నుండి తాటి వీరేశం, వరదచార్యులు, కళ్యాణి సత్యనారయణరావు, పి పెంటారెడ్డిలు కృషి చేస్తున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం విశాఖపట్టణంలోని ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంగణంలోని ప్లాటినం జూబ్లి గెస్ట్‌హౌస్‌లో అన్ని విధాలు ఏర్పాట్లు జరిగినట్లు తాటి వీరేశం తెలిపారు. ఈ సదస్సులో విశ్రాంతి వయోజన విద్య ఉద్యోగులు ప్రభుత్వం నుండి పెన్షనర్లకు రావల్సిన ప్రయోజనాలు, వైద్య సదుపాయాలు, ప్రభుత్వ డిఏలు, సంబంధించిన ప్రయోజనాలను ప్రభుత్వ పరంగా చట్టానికి లోబడి పొందే విధంగా పలు సమస్యలపై ఈ సమావేశంలో చర్చకు రానున్నట్లు తెలుసు_ంది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి రెండు రాష్ట్రాల నుండి అతిరథమహారథులను, ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తున్నారు. ఈ సమ్మేళనానికి ఉభయ రాష్ట్రాలలో వయోజన విద్యశాఖలో పనిచేసి పదవి విరమణ పొందిన ప్రతి ఒక్కరు సకుటుంబంగా హాజరుకావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేసారు. ఈ సమ్మేళనానికి సుమారు 1500 కుటుంబాలు హాజరవుతారని నిర్వహకులు తెలిపారు. వయోజన విద్య శాఖ విశ్రాంతి ఉద్యోగ ఆత్మీయ సమ్మేళనం ఇతర ప్రభుత్వ శాఖలలో పనిచేసి, పదవి విరమణ పొందిన ఉద్యోగస్తుల కుటుంబాలకు వీరి ఆత్మీయ సదస్సు స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందని పలువురు భావిస్తున్నారు.

# దేశరాజుపల్లి లో ఇందిరమ్మ గృహాల కోసం భూమి పూజ ప్రారంభోత్సవం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహాల సంచలనాత్మక కార్యక్రమం భూమి పూజ ప్రారంభోత్సవం జరిగింది. హౌసింగ్ ప్రాజెక్ట్ కోసం లబ్ధిదారులు తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కి, ఇతరులకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పైలట్ ప్రాజెక్టు కింద తీసుకున్న కమలాపూర్ మండలం దేశరాజు పల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహాల భూమి పూజ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు లు ప్రతిష్టాత్మక ఇందిరమ్మ హౌసింగ్ ప్రాజెక్ట్ తెలంగాణ ప్రభుత్వంలో పైలట్ ప్రాజెక్ట్ గా దేశరాజు పల్లి గ్రామాన్ని ఎంచుకున్నందుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ గృహాల భూమి పూజ ప్రారంభోత్సవ వేడుకను జరుపుకోవడంతో గ్రామం పండుగ వాతావరణంతో నిండిపోయిందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, బొల్లం రాజి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మిట్టపల్లి సుభాష్, గ్రామ శాఖ అధ్యక్షులు సముద్రాల రమేష్, మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, గట్టు శ్రీధర్ గౌడ్, కిన్నెర కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణుదాస్ వంశీధర్ రావు, నాంపల్లి ప్రభాకర్, గూడెపు మొగిలయ్య, ఇస్త్రారి, ఇజిగిరి దేవేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు, దర్మల శ్రీకాంత్, ఆసిఫ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం ల్యాండ్ ను గురుకుల పాఠశాలకు కేటాయించాలి

## -- నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి సర్వే నంబర్ 647 లో గల భూమిని గురుకుల పాఠశాలకు కేటాయించాలని నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. జమ్మికుంట పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ మాట్లాడుతూ... అనంతరం 1980లో అప్పటి ప్రభుత్వం జమ్మికుంట గ్రామపంచాయతీ పాలకవర్గం విద్యార్థుల భవిష్యత్తును గుర్తుపెట్టుకుని రేపటి తరానికి ఒక మంచి విద్యార్థులు ఉండాలని భావించి అప్పటి సర్పంచ్ కృష్ణంరాజు, పాలకవర్గం శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాల వ్యవస్థాపకులు కీర్తిశేషులు కాంతారావు కి 35 సంవత్సరాల లీజ్ అగ్రిమెంట్ తో రెండు ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని, కానీ దురదృష్టవశాత్తు కాంతారావు మరణించాక శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాల మూసివేయడం జరిగిందని తెలిపారు. ఇది అదునుగా గత ప్రభుత్వంలో ముఖ్య భూమిక పోషించినటువంటి మున్సిపాలిటి నాయకులు ప్రభుత్వం తమదని భావించి ఖాళీగా ఉన్నటువంటి ఆ భూమిని క్రయవిక్రయాలు చేయడం జరిగిందని, విద్యార్థి సంఘాలుగా మేము పలుమార్లు రెవెన్యూ, మున్సిపాలిటిలో దరఖాస్తు పెట్టడం ద్వారా ఆ భూమి దొంగల చేతులకు పోకుండా ఆగిందని అన్నారు. మళ్లీ తిరిగి ఇప్పుడు ఆ భూమిని కొనుగోలు, అమ్మకాలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ భూమిని కలెక్టర్ ఎంక్వయిరీ నిమిత్తం సంబంధిత అధికారులను కేటాయించి ఆ భూమిని కాపాడి ఆ స్థలంలో గురుకుల పాఠశాలకు కానీ వసతి గృహాలకు గాని కేటాయించాలని కోరారు



# హుజూరాబాద్ వార్త



# నేడు కమలాపూర్ లో విద్యుత్ వినియోగదారుల సదస్సు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ లో నేడు విద్యుత్ వినియోగదారుల కోసం ఒక సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని అన్ని గ్రామాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంబంధిత సమస్యలు ఉంటే సమస్యలకు సంబంధించి వ్రాతపూర్వక ఫిర్యాదులను సమర్పించవచ్చని ఏఈ తెలిపారు. శుక్రవారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కమలాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వినియోగదారులు తమ ఫిర్యాదులను పేర్కొన్న కాల పరిమితిలో సమర్పించవచ్చని విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు.

# బిజెపి నేతల సంబరాలు

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**



కరీంనగర్ – ఆదిలాబాద్ – మెదక్ – నిజామాబాద్ నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజి రెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో గురువారం బిజెపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు. గ్రామంలోని చౌరస్తాలలో బిజెపి నాయకులు మినుకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పటాకులు పేల్చి, మిఠాయిలు పంచారు. బిజెపి బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వేతన బకాయిలను చెల్లించాలి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

గ్రామపంచాయతి కార్మికుల వేతనాల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ గురువారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కార్యాలయంలో కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే పిఏ శివరాం కు వినతి పత్రం అందజేసిన అనంతరం కార్మిక సంఘ నాయకులు కొప్పుల శంకర్ మాట్లాడుతూ... రాబోయే మార్చి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో గ్రామపంచాయతి కార్మికులకు ప్రభుత్వమే బడ్జట్ లో విధులు కేటాయించి నేరుగా వేతనాలు ఇవ్వాలని అన్నారు. ప్రతి గ్రామపంచాయతిలో రెండు, మూడు నెలలుగా జీతాలు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని, పంచాయతి కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ రావు, బోయినపల్లి రమాపతి రావు, మాట్ల భాస్కర్, సిఐటియు మండల కో కన్వీనర్ కొంకట చంద్రయ్య, ఆడేపు అరవింద్, ఉమ్మడి రాజు, శ్రీకాంత్, సుశీల, రాధ, లింగయ్య, మహేష్, రత్నాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలు ఏవైనా విజయం బిజెపిదే

### బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఎన్నికలు ఏవైనా విజయం బిజెపిదేనని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా గోదావరిఖనిలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణ సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ ఈ విజయం బిజెపి పార్టీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని, బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజి రెడ్డి నాయకత్వంలో పట్టభద్రుల అభివృద్ధికి బిజెపి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్, మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్, కోడూరి రమేష్, క్యాతం వెంకట రమణ, పంగ రవి, మామిడి వీరేశం, తోట కుమారస్వామి, అందె రాజకుమార్, దాసరి ఉషాలు, మెరుగు శ్రీనివాస్, బూడిద రమేష్, జక్కుల ప్రవీణ్, కుర్ర రాజేందర్, అంకర్ భరత్, భాషబోయిన వాసు, గంగరాజు, మాదారబోయిన రాకేష్, సాయి పవన్, ఆకాష్, హర్ష, బియ్యాల మహేందర్, భాస్కర్, జక్కుల పద్మ, అపర్ణ, గడ్డం శ్వేతప్రియ తదితరులున్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సిలింగ్



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని సిఇఆర్ క్లబ్‌లో జిడికె 11వ గన, ఓసిపి 1 ఉద్యోగులలో ఇంతవరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, చేంజ్ అఫ్ క్వార్టర్స్ ఉద్యోగులకు కౌన్సిలింగ్‌ను గురువారం నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో 565 క్వార్టర్లకు గాను 233 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, కౌన్సిలింగ్‌కి 127 మంది హాజరై, అందులో 108 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అఫిషియేటింగ్ ఎస్‌ఓటూ జిఎం ఎస్.సంతోష్ కుమార్, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, క్వార్టర్ సెక్షన్ ఇన్‌ఛార్జ్ క్లర్క్ మమతా, స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి తదితరులున్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయానికి భూమి పూజ

సుల్తానాబాద్ ప్రభాతవార్త



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ లో గల అభయాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో గురువారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ గురు స్వామి సాయిరి పద్మ మహేందర్ ఆధ్వర్యంలో నూతన అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అర్చకులు గూడ రమేష్ శర్మ, పరమేష్ ఆధ్వర్యంలో ఉదయం గణపతి హోమం, అభిషేకం, యంత్ర పూజ నిర్వహించారు. ఉదయాన్నే అయ్యప్ప స్వామి భక్తులు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి మాజీ ఎంపీపీ వేముల పద్మావతి రామ్మూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్ , పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య, బిరుదు కృష్ణ, పారుపల్లి గుణపతి, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, గురు స్వాములు మిట్టపల్లి లక్ష్మి మురళి, మేర్గు సుజాత వెంకటేష్, కందుకూరి ప్రకాష్, ముస్థాల రవీందర్, వేముల మల్లేశం, తుమ్మ రాములు, బండ గోపాల్, గందే రాజు, వేగోళం శంకర్, భక్తులు పాల్గొన్నారు

## శ్రీ రావుల మల్లికార్జున స్వామి ఆలయ అబివృద్ధికి విరాళం అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున శ్రీ రావుల మల్లికార్జున స్వామి ఆలయానికి జూలపల్లి గ్రామ యాదవ సోదరుల కోరిక మేరకు నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా యాదవ సంఘం జిల్లా నాయకులు మేకల మల్లేశం యాదవ్,గంట రాములు యాదవ్, మారం తిరుపతి యాదవ్ చేతుల మీదుగా శ్రీ రావుల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి గాను యాభై వేల రూపాయల విరాళం ఆలయ కమిటీ నిర్వాహకులకు



అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ తాను నమ్మిన దైవం మల్లన్న దేవుడని,అలాంటి ఆలయ అబివృద్ధికి నా శక్తి మేరకు కృషి చేస్తానని, సందర్భానుసారంగా జూలపల్లి మండలంలోని వివిధ ఆలయాల అభివృద్ధికి గత మాజీ సీఎం కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత నిధులను వెచ్చించానని, రానున్న భవిష్యత్ కాలంలో తాను ముందంజలో ఉండి మరింత అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య,యాదవ సంఘం అధ్యక్షులు కొమ్మ ఐలయ్య, మల్లెత్తుల కనుకయ్య,మెండ రాజయ్య,ఆవుల ఐలయ్య,మెండ మల్లేశం,ఒగ్గు చంద్రయ్య,మల్లెత్తుల నర్సయ్య,ఒగ్గు మల్లేశం,మల్లెత్తుల మల్లేశం,మారం వెంకటరమణ, బాణాల కొమురయ్య,మల్లెత్తుల అంజయ్య,పొలగాని సతీష్, దారవేని సురేందర్,కాల్వ మల్లేశం, మల్లెత్తుల కొంరయ్య,దారవేని మల్లయ్య,మల్లెత్తుల బాలయ్య, చిలువేరి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సంబురాలు



గోదావరిఖని, ప్రభాతవార్త.

బిజెపి అభ్యర్థి చిన్నముల్ అంజిరెడ్డి విజయం సాధించడం పట్ల గోదావరిఖని కోర్టు సముదాయంలో బిజెపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో గురువారం సంబురాలు జరుపుకున్నారు. మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు గేట్ ఆవరణలో బాణసంచాలు కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. బిజెపి లీగల్ సెల్ పెద్దపల్లి పార్లమెంటు కన్వీనర్ సీతకారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బల్మూరి అమరేందర్ రావు, జిల్లా బిజెపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు సిరిగ సంజయ్ కుమార్, హిందు వాహిని జిల్లా అధ్యక్షులు రాకం శ్రీధర్, గోదావరిఖని బార్ సభ్యులు, బిజెపి లీగల్ సెల్ బాధ్యులు ఆరె మధు, కదారి సురేష్, ప్రవీణ్ కుమార్, సతీష్ రెడ్డి, పాత అశోక్, మచ్చ రామస్వామి, చుంచు తిరుపతి, రామకృష్ణ, వెంకటేష్, తిలక్, మహిళ న్యాయవాదులు ప్రసన్న అంజలి, లావణ్య, మనీషా, సీనియర్ జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టోకెన్ సమ్మెను పట్టించుకోని ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆర్ఎఫ్‌సిఎల్‌లో టోకెన్ సమ్మెను కార్మికులు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆర్ఎఫ్‌సిఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు నెలకంటి రాము ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంబటి నరేష్ అనే వ్యక్తి తన స్వలాభం కోసం ఉనికిని చాటుకోవడానికి ప్రతి పక్షాలతో కుమ్మక్కై ఆడుతున్న నాటకాలతో ఇప్పటికే అతన్ని నమ్ముకొని ఎంతో మంది కార్మికులు మోసపోయారని, దీంతో అతను ఇచ్చిన టోకెన్ సమ్మెను ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికులు అందరూ దూరంగా ఉన్నారని తెలిపారు. ఆర్ఎఫ్‌సిఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, వారి పట్ల కార్మికులకు పూర్తి విశ్వాసం ఉందని రాము తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## బిజెపి విజయోత్సవ సంబరాలు



జూలపల్లి,ప్రభాతవార్త:

కరీంనగర్,మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ అభ్యర్థి చిన్నమయల్ అంజి రెడ్డి గెలుపును స్వాగతిస్తూ బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ తీగల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్దాపూర్ బిజెపి కార్యకర్తలు స్థానిక బస్టాండ్ చౌరస్తాలో టపాసులు పేలుస్తూ, స్వీట్ల పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ టీచర్ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ లను గెలిపించిన టీచర్స్ , పట్టభద్రులకు ధన్యవాదాలు తెలియజేస్తూ మోదీ చేస్తున్న అభివృద్ధి ని గమనిస్తు ప్రజలు బీజేపీ ని ఆదరిస్తున్నారు. వచ్చే స్థానిక సంస్థ ల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్తులను గెలిపించినట్లయితే అభివృద్ధిని చేసి చూపిస్తారని, 2029 లో తెలంగాణ లో ఏర్పడేది బీజేపీ ప్రభుత్వమే అని తెలిపారు.అలాగే మండలం లోని బీజేపీ పచ్చిసు ప్రభారీలు నాయకులు కార్యకర్తల కృషి అనిర్వచనీయం అని వారికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షులు సంకెండ్ల నరసయ్య, ఓడినాల శేఖర్, పెసరు రాజు,పెసరు అంజయ్య, కళ్ళేపెల్లి అంజి,రాజేశం, వెంకట నర్సయ్య,మొగిలి,అభిషేక్,రాము, శ్రీను పాల్గొన్నారు.

## మహిళలకు ఆటల పోటీలు




గోదావరిఖని, ప్రభాతవార్త.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆర్జీ 1 ఆధ్వర్యంలో జిఎం కాలనీలోని గోదావరి కళా ప్రాంగణంలో గురువారం మహిళలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ఆర్జీ 1 ఏరియా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ అధ్యక్షతన పోటీలు జరిగాయి. మహిళకు పిరమిడ్ విత్ గ్లాస్, బాల్ ఇన్ బాస్కెట్, లెమన్ ఇన్ స్పూన్, మ్యూజికల్ చెయిర్, సుదిలో దారం, త్రో బాల్, బాంబ్ ఇన్ ది సిటి పోటీలను నిర్వహించగా, ఈ పోటీలకు అధిక సంఖ్యలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు ఈ నెల 8న స్థానిక ఆర్‌సిఓఎ క్లబ్‌లో బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సేవా జాయింట్ సెక్రటరీ బీనాసింగ్, సీనియర్ పిఓలు హనుమంత రావు, శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సంతోష్ రెడ్డి, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, సేవా కో ఆర్డినేటర్ తిరుపతి తదితరులున్నారు.

## మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి ఆర్జీ 1 సేవా సమితి సభ్యులు, శిక్షకులకు సింగరేణి వైద్య ఆరోగ్య శాఖ ఏరియా ఆసుపత్రి విభాగం ద్వారా గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. సాధారణ జబ్బులు, రక్త నమునా పరీక్షలు, గర్భకోశ వ్యాధులు, మధుమేహం, బిపి, వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్, డాక్టర్స్ ససింధూరి, విష్ణుమూర్తి, సాహితి, స్టాఫ్ నర్స్‌లు ప్రమీల, అనురాధ, థెరిస్సా, ప్రతిభ తదితరులున్నారు.

# నిజమైన పాస్టర్లు క్రైస్తవ్యానికి వరం ..

## ఏఎంసీ చైర్మన్ మహేష్

చొప్పదండి ప్రభాతవార్త,

నిజమైన సేవ చేస్తున్న పాస్టర్లు క్రైస్తవ్యానికి వరం లాంటి వారని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు.. చొప్పదండి మండల కేంద్రంలోని హోలీ షాలోమ్ చర్చ్ లో వాయిస్ ఆఫ్ లవ్ ఫౌండేషన్ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25 మంది ఉత్తమ పాస్టర్లకు అవార్డు కార్యక్రమాన్ని నిర్వహించారు.. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎన్నో రకాల ఇబ్బందులు ఉన్నాయని వాటిని ఎదుర్కొంటూ మంచిని ప్రోత్సహిస్తున్న పాస్టర్లను సన్మానం చేయడం శుభసూచకమని అన్నారు.. ఎన్నో అష్ట కష్టాలు ఎదుర్కొని సేవలో ముందుకు సాగుతున్న సేవకులను సన్మానికి ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు.. ఏసుప్రభు ప్రేమ కృపా కనికరం మంచితనాన్ని బోధిస్తూ పాస్టర్లు ముందుకు సాగుతూ ఉంటారని వారిపై కొన్ని సందర్భాల్లో మతోన్మాదులు దాడి



చేయడం దురదృష్టకరమని అన్నారు.. పాస్టర్లు ప్రపంచ శాంతి కోసం ప్రజల శాంతి సౌభాగ్యం కోసం విరివిగా ప్రార్ధనలు చేయాలని పిలుపునిచ్చారు.. అంతర్జాతీయ ప్రసంగీకులు డాక్టర్ ప్రవీణ్ పగడాల మాట్లాడుతూ క్రైస్తవ్యం పై చాలా మంది చిన్నచూపు చూస్తున్నారని.. దేవుని ప్రేమ తెలుసుకొని అన్ని రకాల ఇబ్బందులు పడుతున్న వారు సహజంగా క్రైస్తవులుగా మారుతారని అన్నారు.. ప్రపంచ క్రైస్తవులంతా శాంతి సమాధాన కోసం సమాజ సేవ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. సందర్భంగా 25 మందికి పాస్టర్ పాస్టర్లు పాస్టరోల్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక చేసి వారికి సర్టిఫికెట్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఎర్రాజామల్లేశం, బిషప్ల శాంతి కుమార్, అమోస్ , యాది ప్రకాష్, అబ్రహం, వినయ్ సాగర్, శ్యామ్సన్ , ప్రకాష్, కొంతమంది పాస్టర్లు పాల్గొన్నారు...

చొప్పదండి వార్త



## ప్రజలు విద్యావంతులు బిజెపిని విశ్వసిస్తున్నారు

చొప్పదండి ప్రభాతవార్త



ప్రజలు విద్యావంతులు బిజెపిని విశ్వసిస్తున్నారని బిజెపి మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ అన్నారు ది వరకు కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు గెలుపొందడం దీనికి నిదర్శనం అని అన్నారు కేంద్రంలో నరేంద్ర మోడీ పరిపాలన సవ్యంగా ఉందని అందుకే విద్యావంతులు ఉపా ధ్యాయులు ఎమ్మెల్సీలుగా బిజెపి అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు పురపాలక స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి క్షేత్రస్థాయిలో విజయ దంకమోగిస్తుందని అన్నారు అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని అన్నారు ప్రజలు బిజెపిని విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు ఇతర పార్టీ లుఎన్ని డబ్బులు ఖర్చు పెట్టినా ఇలాంటి ప్రలోభాలకు గురి చేయనిబిజెపి పార్టీని ప్రజలు విశ్వసించి గెలిపించాలన్నారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పట్టభద్రులఎమ్మెల్సీ గా ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## జ్ఞాన సరస్వతి ఆలయంలో శ్రీ ప్రగతి విద్యార్థుల పూజలు



రామడుగు ప్రభాతవార్త

మండల పరిధిలోని గోపాల్ రావు పేట గ్రామంలోని శ్రీ ప్రగతి ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు ఈ మేరకు పాఠశాల యాజమాన్యం పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు విద్యార్థులకు పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు అందరూ పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆశీర్వచనాలను అందజేశారు అనంతరం విద్యార్థులకు పాఠశాల యాజమాన్యానికి తీర్థప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ ప్రగతి ఉన్నత పాఠశాల డైరెక్టర్లు అట్ల శ్రీనివాస్ రెడ్డి అన్నదానం రాధాకృష్ణ బేతి భూమయ్య ముచ్చర్ల మునిందర్ రెడ్డి ఉప్పుల శ్రీనివాస్ కాసర్ల ఆనంద్ కుమార్ ఉపాధ్యాయ సిబ్బంది దూలం తిరుపతి గౌడ్ మంద తిరుపతి చొప్పదండి ట్రస్మ మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనంద రెడ్డి పాల్గొన్నారు.

## పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్ష సమయంలో మార్పులు చేయాలి

చొప్పదండి ప్రభాతవార్త,

విద్యాశాఖ 10వ తరగతి విద్యార్థుల కోసం ఈ నెల 6 నుండి 15వ తేదీ వరకు ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ సమయాలు విద్యార్థుల కు అనుకూలంగా లేవని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాల నుండి మూడు గంటల 15 నిమిషాల వరకు ప్రీ ఫైనల్ పరీక్షల సమయాన్ని కేటాయించారు దీనివలన విద్యార్థులు లంచ్ సమయం ముందే పరీక్షలు ఉండడంతో కొందరు విద్యార్థులు లంచ్ చేయకుండానే పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు అయితే ఉదయం పూట గాని మధ్యాహ్నం పూట గాని ఈ పరీక్షలను నిర్వహించాలని ఎటు కాకుండా మద్యస్థంగా నిర్వహిస్తే విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు పేర్కొంటున్నారు విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షల సమయంలో మార్పులు చేయాలని కోరుతున్నారు ఉదయం వేళలో నిర్వహిస్తే ఎండ తీవ్రత తక్కువగా ఉంటుందని విద్యార్థులు పరీక్ష రాసేందుకు అనుకూలంగా ఉంటుందని పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా బిజెపి

చొప్పదండి ప్రభాతవార్త,

తెలంగాణలో బిజెపి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిందని అందుకు నిదర్శనం తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగితే రెండు ఎమ్మెల్సీలను బిజెపి కైవసం చేసుకొని 12 జిల్లాల్లో బిజెపి మరింత బలపడిందని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్ అన్నారుఅన్నారు.

ఈ సందర్భంగా బుధవారం రోజున వెలువడిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి అభ్యర్థి అంజి రెడ్డి ఘన విజయం సాధించడంతో బిజెపి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. రాష్ట్రంలో ఏ



ఎన్నికలు జరిగినా.. మేధావులు మొదలుకుని అన్ని వర్గాలు, తెలంగాణ ప్రజలు బీజేపీ వైపే మొగ్గు చూపుతున్నారని, రాష్ట్రంలో అధికారపార్టీ ఎన్ని కుట్రలు చేసినా, అసత్య ప్రచారాలతో బురదజల్లే ప్రయత్నం చేసినా, తెలంగాణ ప్రజలు బీజేపీ వెంటే నిలబడ్డారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు చోట్ల బీజేపీ గెలవడం, మరోచోట ఉపాధ్యాయ సంఘం విజయం సాధించడం, కాంగ్రెస్ పార్టీ 14 నెలల పాలన పట్ల పెరుగుతు అసహనానికి, బీజేపీ పట్ల పెరుగుతున్న ఆదరణకు ఈ ఫలితాలే ఒక ఉదాహరణ అని, ఈ ఎన్నికల్లో విజ్ఞులేనటువంటి మేదావులు, పట్టభద్రుల చాలా ఆలోచనాత్మకమైనటువంటి నిర్ణయం తీసుకొని ఎంతోమంది డబ్బు మూటలతో ముందుకు వచ్చిన వారికి దీటైన సమాధానం ఇచ్చినటుంటి మేధావులకు, పట్టభద్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని ప్రశాంత్ ,మంచి కట్ల మల్లేష్ ,గుండేటి శివశంకర్ ,జిట్టా కుమార్ ,అనూకారీ సాయి,చల్ల అనుష్,గంగు సంపత్,వడ్లూరి సుధాకర్,కోటేష్,తాడూరి శివ,గంగారాం,అర్థవేలి శీను ,కోటగిరి ప్రశాంత్ ,హరీష్,పవన్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## నెట్ బాల్ పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్ల ప్రదానం

చొప్పదండి ప్రభాతవార్త,

రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ నెట్ బాల్ టోర్నమెంట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు జిల్లా ప్రాతినిధ్యం వహించి రాష్ట్రస్థాయి లో ప్రథమ ,ద్వితీయ స్థానాలు సాధించిన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల చొప్పదండి విద్యార్థులు టీ తరుణ్ కుమార్ బి .కృష్ణ (ఎనిమిదవ తరగతి) ఎం భీమేష్ ( ఏడవ తరగతి ) ప్రథమ స్థానం సిహెచ్ ఐశ్వర్య పి మమత (ఏడవ తరగతి) ద్వితీయ స్థానం సంబంధించిన మెరిట్ సర్టిఫికెట్లను మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి ప్రధానం



చేశారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు కరీంనగర్ లో జరిగినవి. ఈ సందర్భంగా మండల విద్యాధికారి దీక్షితులశ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఆట పోటీల్లో పథకాలు సాధించడం పట్ల చాలా సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజి రెడ్డి మాట్లాడుతూ తమపాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె కృష్ణ విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇస్తూ నైపుణ్యాలను పెంపొందించడం కారణంగా మా పాఠశాల విద్యార్థులు క్రీడల లో రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలో పతకాలు సాధించిన విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ కె కృష్ణ అభినందించారు. ఉపాధ్యాయులు ,విద్యార్థులు వీరికి అభినందనలు తెలిపారు

## అంజిరెడ్డి గెలుపుతో బీజేపీ సంబరాలు

చొప్పదండి ప్రభాతవార్త,

భారతీయ జనతా పార్టీ బలపరిచినటువంటి అభ్యర్థి డాక్టర్ చిన్నమైల్ అంజి రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలుపొందడంతో బిజెపి శ్రేణులు సంబరాలను జరుపుకున్నారు రూరల్ శాఖ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు నిర్వహించారు మండల అధ్యక్షులు మొగిలి మహేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఓటేసి ఆదరించినటువంటి పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలిపారుప్రతి ఈ విజయం భారతీయ జనతా పార్టీ కి రానున్న సంస్థగా ఎన్నికల్లో మరింత బలాన్ని చేకూరుస్తుందని



తెలియజేస్తున్నాను పట్టభద్రులు భారతీయ జనతా పార్టీపై పెట్టుకున్న నమ్మకాన్ని వామ్మ చేయకుండా ఎల్లప్పుడూ వారి సమస్యల పరిష్కారానికై పోరాడుతుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నామ

# ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయంతో బిజెపి సంబురాలు

వేములవాడ, ప్రభాతవార్త.



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించడం పట్ల గురువారం వేములవాడ పట్టణంలో బిజెపి శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపైన ప్రజల్లో వ్యతిరేక ఉందనడానికి ఈ ఎన్నికలే నిదర్శనమన్నారు. ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. రాబోయే అన్ని ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, నాయకులు బాలరాజు, పట్టణ అధ్యక్షులు శ్రీధర్, గుడిసె మనోజ్, రేగుల రాజ్‌కుమార్ తదితరులున్నారు.

## బిజెపి శ్రేణుల సంబురాలు

కొనరావుపేట, ప్రభాతవార్త.



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి చిన్నమలై అంజి రెడ్డి ఎవిజయం సాధించడం పట్ల బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాలకర్ బాలాజీ ఆధ్వర్యంలో కొనరావుపేట మండల కేంద్రంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందనటానికి ఈ ఫలితాలే నిదర్శనమని అన్నారు. విజయానికి సహకరించిన టీచర్లకు, పట్టభద్రులకు, కృషి చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి జింక వెంకటి, ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్, చర్లపల్లి వామన్, తాళ్లపల్లి శేఖర్, ఉపాధ్యక్షులు చింతల పరశురాం, మాజీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, నాయకులు బొగ్గ రవి, జెట్టి విజయ్, సురేష్ రావు తదితరులున్నారు.

## గుంతల్లో మట్టి పోయించి చదును

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం నిమ్మపల్లి దేవుని తండా నుంచి అజ్మీరా తండా వరకు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయమైంది. దీంతో వాహన దారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతుండగా, గమనించిన లంబాడీ తండా ఐక్య వేదిక రాష్ట్ర ఇన్‌ఛార్జి బానోతు నరేష్ నాయక్ ట్రాక్టర్ల సహాయంతో మట్టిని పోయించి, గుంతల మయ మైన రోడ్డును చదును చేయిం చారు. దీంతో పలువురు వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు కిషన్ నాయక్, మోహన్ నాయక్, అమృత్ లాల్, సంతోష్ నాయక్, బిక్కు నాయక్, తిరుపతి తదితరులున్నారు.

## రాజన్న ఆలయ హుండీ ఆదాయం 2కోట్ల 31లక్షల 65వేలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ 14 రోజుల హుండీ ఆదాయం 2కోట్ల 31లక్షల 65వేలు 333 రూపాయలు వచ్చింది. ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్‌లో లెక్కించారు. కాగా నగదు రూపంలో 2కోట్ల 31లక్షల 65వేలు 333 రూపాయలు రాగా, బంగారం 201 గ్రాములు, వెండి 16 కిలోల 200 గ్రాముల సమకూరిందని ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు.

## బిజెపి శ్రేణుల సంబురాలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి చిన్నమలై అంజి రెడ్డి ఎవిజయం సాధించడం పట్ల బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాలకర్ బాలాజీ ఆధ్వర్యంలో కొనరావుపేట మండల కేంద్రంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందనటానికి ఈ ఫలితాలే నిదర్శనమని అన్నారు. విజయానికి సహకరించిన టీచర్లకు, పట్టభద్రులకు, కృషి చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి జింక వెంకటి, ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్, చర్లపల్లి వామన్, తాళ్లపల్లి శేఖర్, ఉపాధ్యక్షులు చింతల పరశురాం, మాజీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, నాయకులు బొగ్గ రవి, జెట్టి విజయ్, సురేష్ రావు తదితరులున్నారు.

## గుంతల్లో మట్టి పోయించి చదును

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం నిమ్మపల్లి దేవుని తండా నుంచి అజ్మీరా తండా వరకు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయమైంది. దీంతో వాహన దారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతుండగా, గమనించిన లంబాడీ తండా ఐక్య వేదిక రాష్ట్ర ఇన్‌ఛార్జి బానోతు నరేష్ నాయక్ ట్రాక్టర్ల సహాయంతో మట్టిని పోయించి, గుంతల మయ మైన రోడ్డును చదును చేయిం చారు. దీంతో పలువురు వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు కిషన్ నాయక్, మోహన్ నాయక్, అమృత్ లాల్, సంతోష్ నాయక్, బిక్కు నాయక్, తిరుపతి తదితరులున్నారు.

## జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో దేవి అహల్య బాయి హోల్కర్ 300 జన్మదినోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లోజాతీయ సేవ పథకము ఆధ్వర్యంలోముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా శక్తి ప్రాముఖ్యతను తెలుపుతూ కళాశాల సెమినార్ హాలులో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ జి.చంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముందుగా దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న దేవి అహల్య బాయి హోల్కర్ 300 వ (17252025) జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆమెకు నివాళులను అర్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, "నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారికి సమాజం సహకరిస్తే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. అందరికీ ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఎం.ఎ. రహీమ్, డాక్టర్ వాసవి, కుమారి నీరజ, యన్.యస్ యస్. ప్రోగ్రాం అధికారులు శ్రీమతి సంగీత రాణి, సుజాత, డా శ్రీలత, డా. జమున మరియు సునీత, జ్యోత్స్న, ఇర్ఫాన, రక్షిత, గీత తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## సీనియర్ న్యాయవాది మృతి పట్ల బార్ అసోసియేషన్ సంతాపం

-బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది చర్ల ఆనంద్ కుమార్ మృతి పట్ల గురువారం బార్ అసోసియేషన్ హాల్లో ఆయన చిత్రపటానికి తోటి న్యాయవాదులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లె గ్రామానికి చెందిన చర్ల ఆనంద్ కుమార్ 1960 లో జన్మించి, 2006లో న్యాయవాద పట్టా చేపట్టి, ఎంతోమంది కక్షిదారులకు న్యాయ సేవలు అందించడం జరిగిందని, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏజీపీలు పుప్పాల భాను కృష్ణ, బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, రేగుల దేవేందర్, విద్యాసాగర్ రావు, పిట్టల మనోహర్, పుత్తూరు అనిల్ కుమార్, పురుషోత్తం, కిషోర్ రావు, గోపికృష్ణ, పెంట రాజు, నక్క దివాకర్, మాదాసు దేవయ్య, గుజ్జ మనోహర్ ,బీమా మహేష్, నరాల శ్రీనివాస్, రేగుల రాజ్ కుమార్, మనోహర్, మహేష్,అనిల్ ,మల్లేష్ ,జనార్దన్ ,శ్రీకాంత్ ,ఆదిత్య, నాగేంద్రబాబు ,మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ తదితరులున్నారు.

## ఎమ్మెల్సీ అంజిరెడ్డి గెలుపు ప్రజా విజయం

-బిజెపి మండల అధ్యక్షులు విజేందర్

చందుర్తి మార్చి 6 ప్రభాతవార్త:



కరీంనగర్,ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి చిన్న మైల్ విజయం సాధించడం ప్రజా విజయమని బిజెపి చందుర్తి మండల అధ్యక్షులు మోకిలే విజేందర్ అన్నారు, అంజిరెడ్డి విజయం పట్ల చందుర్తి మండల కేంద్రంలో బిజెపి పార్టీ నాయకులు గురువారం టపాసులు పేల్చి సంబరాలు జరిపారు, ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్, మండల బిజెపి అధ్యక్షులు మొకిలే విజేందర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ తో పాటు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ని కైవసం చేసుకోవడం జరిగిందన్నారు, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు, యువత డబ్బుకు లొంగకుండా ప్రజాస్వామ్యాన్ని బతికించి నీతి నిజాయితీ ధర్మానికి ఓటు వేశారన్నారు, కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతం ఎగరవేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు మర్రి సత్తయ్య,సిరికొండ శ్రీనివాస్, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, అంబాల శ్రీకాంత్, చిర్రం తిరుపతి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

మంథనిరూరల్‌ప్రభాతవార్త:



మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం గురువారం మంథనిలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ మీడియా అధ్యక్షునిగా మోతుకూరి శ్రీనివాస్ (సాక్షి) ఉపాధ్యక్షులుగా జబ్బర్ ఖాన్ (ఆంధ్రప్రభ) బొల్లవరం విజయా నందరావు (ఆంధ్రప్రభ) ప్రధాన కార్యదర్శిగా కొడారి మల్లేష్ యాదవ్ (విజయ క్రాంతి) సహాయ కార్యదర్శులు గా మాదరబోయిన కిషన్ (దిశ) మాటేటి కుమార్ (జనం సాక్షి) కోశాధికారిగా గడిపెల్లి అజయ్ (సర్కార్) కార్యవర్గ సభ్యులుగా మత్స్య శివప్రసాద్ (ఈనాడు రూరల్) గువ్వల రమేష్ (వార్త రూరల్) వెల్మరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (మనం) శ్రీనివాస్ గౌడ్ (సూర్య వెలుగు) కాటా వినయ్ గౌడ్ (సాక్షి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా, సామాజిక స్పృహతో ఇజాలు లేని నిజాలకు ప్రాధాన్యం ఇస్తూ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతుందని అన్నారు. సభ్యుల కు ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇల్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ముందుండి పనిచేస్తుందని అన్నారు. మంథని డివిజన్ ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు అనధికారులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు.



## జిల్లా ఫ్లెక్స్ ప్రింటర్స్, ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి గా నాగెల్లి రాకేష్

మంథనిప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా ఫ్లెక్స్ ప్రింటర్స్, ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి గా మంథని పట్టణానికి చెందిన నాగెల్లి రాకేష్ గురువారం ఎన్నిక య్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్న దృశ్యా మార్చి 7 న జిల్లాలో ఉన్న ఫ్లెక్స్ ప్రింటింగ్ షాపులు బంద్ చేయడం జరుగుతుందని తెలిపారు. మార్చి 8 నుండి జిల్లా వ్యాప్తంగా ధరలు పెంచుతున్నట్లు, వినియోగదారులు గమ నించి సహకరించాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దుద్దిళ్ల శ్రీనుబాబు

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని మండలం కన్నాల గ్రామ మాజీ సర్పంచ్ చిదురాల దామోదర్ రెడ్డి మంగ దంపతుల కుమార్తె అభిజ్ఞ రెడ్డి మణిదీప్ రెడ్డిల వివాహ వేడుకలు కమాన్‌పూర్ మండలంలోని రంగాపూర్‌లోని రాధాకృష్ణ ఎసి పంక్షన్ హాల్‌లో గురువారం జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మంథని మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, మాజీ ఎంపిటిసి వనం రాంచందర్ రావు, బాబు రావు, ఆరెల్లి కిరణ్ గౌడ్, లక్ష్మణ్ తదితరులున్నారు.

## బైకుతో చెట్టును ఢీకొని ఒకరు మృతి

మంథనిరూరల్‌ప్రభాతవార్త:



బైక్ తో చెట్టును ఢీకొని మృతి చెందిన ఘటన మంథని మండలంలోని బిట్టుపల్లి గ్రామ మూల మలుపు వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. హైదరాబాద్ గచ్చిబౌలి నుండి ఖమ్మం పల్లి గ్రామానికి వస్తుండగా బైక్ తో చెట్టును డీ కొని ఉదయ్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయాలు కాగా మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఇన్స్పైర్ అవార్డు సాధించిన సింగరేణి పాఠశాల విద్యార్థిని

కోల్ బెల్ట్, మార్చి 06, ప్రభాతవార్త

భూపాలపల్లి సింగరేణి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కుమారి మాచర్ల ఆశ్రిత కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక శాఖ నిర్వహించిన పోటీలో పాల్గొని ఇన్స్పైర్ అవార్డును సాధించారు. సింగరేణి ఆధ్వర్యంలో నడిచే 9 పాఠశాలలలో భూపాలపల్లి మరియు మణుగూరు పాఠశాలలు మాత్రమే ఈ అవార్డు ను సాధించాయి. ఈ అవార్డు ద్వారా కేంద్ర ప్రభుత్వం పదివేల రూపాయల నగదును విద్యార్థినికి అందిస్తారు.

## మండలంలో మాజీ ఎమ్మెల్యే రసమయి పర్యటన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



ఇల్లంతకుంట మండలంలో మానకొండూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ గురువారం పర్యటించారు. నర్సక్క పేట గ్రామంలో గ్రామస్థులతో ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గాలిపల్లి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు సామ ఆనంద్ రెడ్డి కూతురి వివాహ మహోత్సవానికి హాజరైనారు. అదే విధంగా కిష్టరావుపల్లె టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కడుదుల ఆంజనేయులు రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను పరామర్శించారు. వల్లంపట్ల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ తండ్రి దశదిన కార్యక్రమానికి హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వాహనాలకు సంబంధించిన సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి

వేములవాడ, ప్రభాతవార్త.



వాహన యాజమానులు వాహనాలకు సంబంధించిన సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని జిల్లా రవాణా వాఖ అధికారి వి.లక్ష్మణ్ సూచించారు. గురువారం వేములవాడ పట్టణంలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ జి.వంశీధర్‌తో డిటిఓ ప్రత్యేక వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ట్రాక్టర్ యూనియన్‌స సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సెలింగ్‌లో భాగంగా సుమారు 170 ట్రాక్టర్లకు సంబంధించిన వాహన యాజమానులతో మాట్లాడినట్లు తెలిపారు. రోడ్డుపై తిరిగే అన్ని రకాల ట్రాక్టర్లకు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, ముఖ్యంగా డ్రైవర్లు లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించినట్లు తెలిపారు. అలాగే కొంత మంది ట్రాక్టర్ యాజమానులు వ్యవసాయాధారిత ట్రాక్టర్లను నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపునకు వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇది చట్ట రిత్యా నేరమని, ఇలా చేసిన ఎవరైనా పట్టుబడితే అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నూతన జంటలను ఆశీర్వదించిన శ్రీను బాబు

మంథని ప్రభాతవార్త:



ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీను బాబు గురు వారం మంథని పట్టణం లో పలు వివాహ వేడుకలు పాల్గొని నూతన వదూ వరులను ఆశీర్వదించారు. కొత్త రమాదేవి సత్యనారాయణ దంపతులకు కుమార్తె వివాహములో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించడం తో పాటు మంథని మాజీ చైర్మన్ శ్రీపతి బానయ్య కుమార్తె వివాహము లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, ఒడ్నాల శ్రీనివాస్ , మున్సిపల్ మాజీ చైర్మన్ రమ సురేష్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన ఇంటర్మీడియట్ పరీక్షలు

ముత్తారం, ప్రభాతవార్త.

ఇంటర్మీడియట్ పరీక్షలు ముత్తారం మండలంలో రెండవ రోజు కొనసాగాయి. గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ముత్తారం మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 168 మంది విద్యార్థులకు గాను 168 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మరో 5గురు పరీక్షలకు గైర్హాజరయ్యారు.

## మనస్థాపనతో యువతి ఆత్మహత్య

చిట్యాల, మార్చి 6 ప్రభాతవార్త :

మండలంలోని ఒడితల గ్రామానికి చెందిన ఎర్రవెల్లి పల్లవి (19) అనే యువతి ఇంట్లో ఉరి వేసుకుని గురువారం ఆత్మహత్యకు పాల్పడింది. పల్లవి ఆమె తల్లి విజయ ఇద్దరు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. వైద్యానికి డబ్బులు లేక పోవడంతో మనస్థాపానికి గురైన పల్లవి ఇంట్లో ఉడివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తండ్రి సదానందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రెండవ ఎస్సై ఈశ్వరయ్య తెలిపారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

చిట్యాల, మార్చి 6 ప్రభాతవార్త :

మండలంలోని లక్ష్మీపురం తండ గ్రామంలో ఓ మైనర్ బాలికకు వివాహం జరుగుచుండగా సమాచారం అందుకున్న రెండవ ఎస్సై ఈశ్వరయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజు, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సిబ్బంది గురువారం అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికకు తల్లిదండ్రులు వివాహం జరుపుతున్నారని సమాచారం అందినట్లు చెప్పారు.

# ఇంటింటికి మహా కుంభమేళా జల ప్రసాదం పంపిణీ

**- అందరికీ అందించడం మంచితనానికి నిదర్శనం**

**- సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తున్న బొమ్మెన కుమార్**

**గొల్లపల్లి ప్రభాతవార్త:**

సేవ చేయడం కూడా ఒక ఆర్ట్.. ఒక జర్నలిస్టుగా సేవలో అందిస్తూ, సమాజ సేవకుడిగా మంచి గుర్తింపు పొందుతూ మంచితనానికి మారుపేరుగా నిలుస్తూ దైవభక్తిలో కూడా అందరిని భాగస్వామ్యం చేస్తూ మంచితనానికి మారుపేరుగా నిలిస్తున్న బొమ్మెన కుమార్ మరో దైవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అదే కుంభమేళ జలం ఇంటింటికి పంపిణి చేస్తూ ఆ పుణ్యఫలాన్ని అందరికీ అందించాలని సదుద్దేశంతో మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా.. అక్కడకు కు వెళ్ళలేని వారికి, వారి గ్రామ ప్రజలకు మహా జల ప్రసాదం అందరికీ అందించాలన్న సదుద్దేశంతో గొల్లపల్లి మండలం భీమ్ రాజు పల్లి కి చెందిన బి బి కే( భీమ్ రాజ్ పల్లి బొమ్మెన కుమార్ ) ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఫౌండర్ బొమ్మెన కుమార్ సామాజిక సేవకులు మహా జల ప్రసాదాన్ని గ్రామస్తులకు అందరికీ గురువారం ఇంటింటికీ పంపిణి చేశారు. మహాశివరాత్రి పర్వదినం రోజున ప్రయాగ్రాజ్ మహా కుంభమేళా లోని త్రివేణి సంగమం లో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం ఆయన జల ప్రసాదాన్ని అందరికి అందించిలాన్న ఆలోచనతో త్రివేణీ సంగమం నుండి మహా జల ప్రసాదం తీసుకువచ్చారు. అట్టి జల ప్రసాదాన్ని ఒకరిద్దరికే అందివ్వకుండా అందరికీ అందించాలనే సంకల్పంతో బి బి కే( భీమ్ రాజు పల్లి బొమ్మన కుమార్ ) ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఫౌండర్ బొమ్మన కుమార్ భీమ్ రాజు పల్లి గ్రామంలో గురువారం ఇంటింటికి పంపిణీ చేశారు. గ్రామంలోని 160 కి పైగా కుటుంబాలకు ఈ పుణ్య నీటిని అందించడం జరిగింది. ఈ పుణ్యా నీటిని నెత్తిన చల్లుకున్న చాలు మహా కుంభమేళా పుణ్యస్నానం చేసినంత పుణ్యం. ఈ మహా పుణ్య నీరు ప్రతి గృహంలో ఉండటం చేత పూజా, ఇతర శుభ కార్యక్రమాలకు ఎంతో ఉపయోగ పడుతుం దన్నారు. అందరికీ కుంభమేళా స్నాన పుణ్యం కలగాలని కాంక్షిస్తూ ఈ పుణ్య నీరు అందించడం తమ అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ సభ్యులు కంది మహేష్, సామల కిరణ్, అనగందుల రూపేష్, పవన్, తక్కల అశోక్, రేవల్లి గంగాధర్, బొమ్మన నరేందర్, పెద్దయ్య, కంది అర్జున్, కంది శివ కృష్ణ, జస్వంత్ గుర్రం భూమయ్య తదితరులు పాల్గొన్నారు.









## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి ప్రభాతవార్త:**



ధర్మపురి లయన్స్ క్లబ్ నిర్వాహకుల సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం బ్రాహ్మణ సంఘం భవనంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలనుండి వీరు చేపడుతున్న సేవలు ఎంతోమందికి ఆదర్శమని అలాగే నిరుపేదలకు వైద్య పరంగా ప్రభుత్వ పక్షాన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టి ఆర్ నగర్ హత్య కేసు నిందితులకు జుడిషియల్ రిమాండ్

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం తారక రామారావు నగర్ కి చెందిన ఆటో డ్రైవర్ షేక్ రఫీ 28 సంవత్సరాలు ఈనెల ఒకటవ తేదీన అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా అతని యొక్క తండ్రి షేక్ రజాక్ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించి జగిత్యాల రూరల్ ఇంచార్జ్ సీఐ నీలం రవి మల్యాల్ సీఐ దర్యాప్తులో షేక్ రఫీని కొట్టి చంపిన వ్యక్తులు మహమ్మద్ రంజాని ఎస్ కె రంజు తండ్రి సబీర్ అలీ 25 సంవత్సరాలు షేక్ మొహమ్మద్ షేక్ శాదఫ్ అనే తారకరామ నగర్ చెందిన వ్యక్తులను నిందితులుగా గుర్తించి జుడిషియల్ రిమాండ్ కు తరలించారు

## కొనసాగుతున్న గోటి గోటి తలంబ్రాల కార్యక్రమం

**గణపురం మార్చి 06 ప్రభాతవార్త**

ధర్మ రావు పేట ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో గోటి తలంబ్రాల కార్యక్రమం 30 రోజులు దాటింది ఉమా మహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో మార్చి 4 మంగళవారం నాటికి 30 రోజులు పూర్తయి ఇంకా కొనసాగుతోంది సజావుగా ఈ కార్యక్రమం ఒక యజ్ఞంలా సాగుతుందని ఉమామహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో ధర్మారావుపేట తో పాటు బసవరాజు పల్లి 1000 క్వాటర్స్ ములుగు జిల్లాలోని కాశీంధేవ్ పేట గ్రామం నుండి 200 మంది భక్తులతో ఈ గోటి తలంబ్రాల కార్యక్రమం ముందుకు పోతుందని ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.



## అంతా రైట్ రైట్.. మా సార్ అండగా ఉండగా

**గోప్యంగా కొంతమందికి తేల్చేసిన మిల్లర్ల నిర్వాహకులు..!**

**దందా మాత్రం ఆగేదేలేదని తేల్చుతున్న వైనం..**

**మిన్నకుండి పోతున్నా జిల్లా అధికార యంత్రాంగం**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రేషన్ బియ్యం దందా దళారుల మాటున జోరుగా నడుస్తోంది. గతంలో మహరాష్ట్రకు రేషన్ బియ్యంను సరఫరా చేసే దళారులు కొత్త దందాను ఎంచుకొని సోమ్ము చేసుకుంటున్న విషయాలను గత నాలుగు రోజులుగా అనేక వార్తలను 'ప్రభాతవార్త' రాస్తు పాఠకులకు, ప్రజలకు చేరవేస్తోంది. ఇప్పటికే ఇట్టి రేషన్ బియ్యం దందాలో రేపు ఏంటి ఎల్లుండి ఏంటి అనే ఆత్రుతతో ప్రజలు ఓవైపునా మరోవైపునా దళారీ దందదారులు వేచి చూస్తున్నట్లు తెలుస్తోంది. రేషన్ బియ్యంను రీసైక్లింగ్ చేయడంలో మిల్లర్లు అదే పనిగా పెట్టుకొని ఉంటున్నారని సమాచారం. రేషన్ బియ్యంను అక్రమంగా తరలించకుండ ఉండేందుకు సంబంధిత అధికార యంత్రాంగం చర్యలు చేపట్టడంలో విఫలం అయ్యారని తెలుస్తోంది. ఏది ఏమైనా కానీ రేషన్ బియ్యం దందాలో మిల్లర్లపై ఆకస్మిక తనిఖీల పేరిట ఉడుత భక్తిలాగా మాత్రమే అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారని కానీ ఉన్నతస్థాయి అధికారులు నిర్వీరమంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించినా కానీ పట్టుమని రెండు, మూడేసి సార్లు జిల్లాలో మిల్లుల తనిఖీలు జరుగలేదని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే రేషన్ బియ్యాన్ని మిల్లర్లు అక్రమంగా వివిధ రూపాలల్లో కొనుగోలు చేసి ఏంచక్క రీసైక్లింగ్ చేస్తూ లక్షలు, కోట్ల రూపాయాలల్లో దోచుకుంటు పబ్బం గుడపుతున్నారని విశ్వసనీయ సమాచారం. అంతేగాకుండా ఇందుకు వీరికి ప్రోత్సహిస్తున్న సంబంధిత శాఖ ఓ అధికారి అండదండలు మెండుగా ఉన్నాయని చర్చించుకోవడం గమనార్హం. అదే అధికారి స్ట్రిక్ట్‌గా ఉంటే ఈదందా ఇలా జిల్లాలో జరుగదేమో అనే కోణంలో జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే అట్టి అధికారి సంబంధిత రేషన్ బియ్యం దళారీలతో వాట్సప్ కాల్‌లతో మాట్లాడుతూ ఎలాంటి తన విషయాలు బయటకు రాకుండా ఉండేందుకు తన పాట్లు తాను పడుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కానీ నిజం కాస్తో కూస్తో ఆలస్యంగానైనా తెలుస్తోంది అనే వాస్తవ కోణంలో ఆ అధికారి ఉంటున్నట్లు అప్పటికీ తాను బదిలీ కూడా అయితానేమోనని భింకంగా ఉంటూ ఓవైపు భయంతోనే మరోవైపునా దళారుల పట్ల గంభీరంగా ఉంటూ రేషన్ దందాలో ప్రత్యక్ష, పరోక్ష రూపకంగా దళారులకు అండందండలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక రైడ్స్ చేపట్టి రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి సంబంధీకులపై శాఖపరంగా చట్టపరంగా చర్యలు చేపట్టడంతో పాటు అక్రమంగా కోట్లాది రూపాయల ప్రభుత్వ ప్రజాధనం నిర్వీర్యమై పోతుంటే కాపాడుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## అంజిరెడ్డి గెలుపు పట్ల బీజేపీ నేతల సంబరాలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



ఉమ్మడి కరీంనగర్ఆదిలాబాద్నిజామాబాద్మెదక్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిన్నమెల్ అంజిరెడ్డి విజయం సాధించిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు గురువారం బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బోగ శ్రావణి ,జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువల తిరుపతి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జగిత్యాల్ పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్,పిల్లి శ్రీనివాస్, జగిత్యాల్ నియోజకవర్గం మరియు ధర్మపురి నియోజకవర్గ మండల అధ్యక్షులు మరియు జిల్లా మండల పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సహచరుడి కుమార్తె వివాహానికి హాజరైన మిత్రులు

**-రూ 25 వేల ఆర్థిక సహాయం**

**చిట్యాల, మార్చి 6 ప్రబాద వార్త :**

సహచరుడు కట్ల శైలజ, కీర్తిశేషులు శేషాచారి కుమార్తె ప్రవళిక వివాహం సాయి కిరణ్ తో గురువారం జరిగింది. వివాహానికి కీర్తిశేషులు శేషాచారి సహచరులు వివాహానికి హాజరై ప్రవళిక దంపతులను ఆశీర్వదించారు. అనంతరం రూ 25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మోతే వేణు, సామల రమేష్, గుర్రం నరసయ్య, కొండ్ర రమేష్, సాదా సదానందం, బొచ్చు జితేందర్, భగవతా చారి, కటుకూరి మొగిలి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లాలో పెండింగ్ రహదారుల , భవనాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెండింగ్ రోడ్లు, భవనాల పనుల పురోగతి పై ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో రోడ్లు బోనాల శాఖ పరిధిలో 12 రోడ్లు, 8 భవనాలు (వైద్య కళాశాల తో సహా), 7 బ్రిడ్జిల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు భవనాల శాఖ పరిధిలో పెండింగ్ రహదారి పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వానికి లేఖ రాసి బిల్లుల చెల్లింపు త్వరగా జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో జరుగుతున్న ప్రతి రోడ్డు నిర్మాణ స్థితిగతుల గురించి వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటిని వేగవంతంగా పూర్తి చేసేందుకు చేపట్టాల్సి న చర్యల పలు సూచనలు చేశారు. ప్రస్తుత త్వరగా పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చే రోడ్డు నిర్మాణ పనులు ప్రాధాన్యతతో చేపట్టాలని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులకు ఎక్కడ ఇసుక సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, నాణ్యత ప్రామాణాలు తో చేపట్టాలని అన్నారు. వీర్నపల్లి దగ్గర పాఠశాల సమీపంలో సి.సి రోడ్డు నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయింపులు చేయాలని కలెక్టర్ సంబంధిత తహసిల్దార్ కు చరవాణిలో ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కోడ్ కూడా ముగిసిందని అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసి పనులు వెంటనే జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. కాంట్రాక్టర్ల తో చర్చలు జరిపి పనులు క్షేత్రస్థాయిలో త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని అన్నారు. డి.ఎం.ఎఫ్.టి పరిధిలో పెండింగ్ ఉన్న బిల్లుల వివరాలను అందించాలన్నారు . వెంటనే చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 166 కోట్లతో చేపట్టిన వైద్య కళాశాల పనులు పురోగతిలో ఉన్నాయని వీటిని నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. వేములవాడ ఆలయ అభివృద్ధి పనులు, అన్నదాన సత్రం, ఎల్లారెడ్డిపేట మండలంలోని వీర్నపల్లి వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ముస్తాబాద్ మండలంలో తహసిల్దార్ కార్యాలయం నిర్మాణం , కోర్టు భవనాల నిర్మాణ పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ బి ఈ.ఈ. వెంకటరమణయ్య, డి. ఈ.లు శాంతయ్య, కిరణ్ కుమార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలి

**-ఈనెల 21 నుండి 10వ తరగతి పరీక్షలు -పరీక్ష కేంద్రాలలో అన్ని వసతులు ఏర్పాటు చేయాలి -జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విద్యార్థులు ఒత్తిడి గురు కాకుండా పరీక్షలు రాసి ఉన్నత మార్కులు సాధించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు పాంప్లెట్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పాల్గొన్నారుగురువారం రోజున పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్) హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే పదవ తరగతి పరీక్షల నిమిత్తం ఉత్తమ ప్రతిభ కనబరిచేందుకు వారు మంచిగా పరీక్షలు రాయడానికి జై భావ విజయీభవ అనే పాంప్లెట్ ఆవిష్కరించి విద్యార్థులకు పాంప్లెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న 10,వ తరగతి పరీక్షలు ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఆరోగ్యానికి కాపాడుకోవాలని అన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు ప్రిపేర్ కావాలని తెలిపారు. రానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ముఖ్యంగా పరీక్ష కేంద్రాల వద్ద (144) సెక్షన్ అమలు ఉంటుందని అన్నారు. పరీక్ష కేంద్రాలలో కావాల్సి న లైటింగ్ , బాత్రూమ్స్ త్రాగునీరు వంటి ఏర్పాట్లు చేస్తున్నాము అని తెలిపారు. ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు ప్రోటోకాల్ ప్రకారం తరలించడం జరుగుతుంది ప్రశ్న పత్రాలు లీక్ కాకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తామని



తెలిపారు. పరీక్ష కేంద్రాలలో మాస్ కాపీయింగ్ కాకుండా సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతాయని వేసవికాలం నేపథ్యంలో విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద ఓ ఆర్ ఎస్ , మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆర్డీవో మధు సుధను, జిల్లా విద్యా అధికారి , రాము, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పసుపు రైతులు దళారులను ఆశ్రయించవద్దు

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



రైతులు పసుపును వ్యవసాయ మార్కెట్ లోనే విక్రయించాలని, దళారులను ఆశ్రయించవద్దని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. మెట్ పెల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఆరబోసిన పసుపు కొమ్ములను గురువారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా పసుపులో పలు రకాల గురించి వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పసుపు కొనుగోలు ఎలా చేస్తున్నారు, ఎక్కడికి ట్రాన్స్పోర్ట్ చేస్తున్నారు తదితర వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ లో రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడుతూ.. ఎన్ని ఎకరాలలో పంట వేశారు, ఎంత పంట దిగుబడి వచ్చింది, పసుపు క్వింటాల్ కు మద్దతు ధర ఎలా వుంది, లాభా, నష్టాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా పసుపు కొనుగోలు చేస్తున్నారా, యాక్షన్ ప్లాన్ వేలం ద్వారా



కొనుగోలు చేస్తున్నారా అని కలెక్టర్ ప్రత్యక్షంగా చూశారు. దళారుల నుండి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని రైతులను స్వయంగా అడిగి వివరాలు తెలుసుకున్నారు. పసుపు లో 3 రకాలు ఉంటాయని అందులో.. ఒకటి కాడి, రెండవది గొల, మూడవది చూర, అని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ఇందులో మొదటిది కాడి మంచి రకం పసుపు క్వింటాలుకు మద్దతు ధర రూ. 8 10 వేలు, రెండవది గొల మంచి రకం పసుపు క్వింటాల్ కు రూ.78 వేలు ,మూడవది చూర మంచి రకం పసుపుకు రూ.67 వేలు మద్దతు ధర ఉందని అధికారులు కలెక్టర్ తెలిపారు. అలాగే పసుపు కొనుగోలు చేసిన తర్వాత ఎక్కడికి ఎక్స్పోర్ట్ చేస్తున్నారు అని ఆరా తీయగా మధ్యప్రదేశ్ , ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలకు ఎగుమతి అవుతుందని, ప్రస్తుతం రైతులు మంచి పసుపు తీసుకువస్తున్నారు అని అధికారులు అన్నారు. ఉడకని పసుపు ఉండటం వల్ల ధర తక్కువగా పలుకుతుందని ,దీనికి కారణం రైతులకు సరియైన పరికరాలు లేక పోవడం వల్ల ధర కూడా తక్కువగా వస్తుంది అని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. అనంతరం మార్కెట్ యార్డ్ ఆఫీసు లో పసుపు అమ్మకాలు ఆన్లైన్ ద్వారా మాత్రమే చేయాలని, ఎలా చేస్తున్నారు అని స్వయంగా పరిశీలించారు. పసుపు రైతుల మద్దతు ధర సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ రైతులకు తెలిపారు. మెట్ పెల్లి మున్సిపల్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ.. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులోభాగంగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిశీలించారు. అలాగే పట్టణంలో ఇంటి పన్ను 100 వసూలు చేయాలని తెలిపారు. అంతకుముందు టౌన్ ప్లానింగ్ ఆఫీస్ ని సందర్శించి ఎల్ ఆర్ ఎస్ లాగిన్ స్వయంగా చెక్ చేసారు. కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, జిల్లా ఉద్యానవన అధికారి శ్యాం ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ మోహన్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కూన గోవర్ధన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అడుగంటిన భూగర్భ జలాలు ...
# అల్లాడుతున్న రైతులు

**-వరుస తడులతో నీరందక ఎండుతున్న పంట పొలాలు**

**-బోరు మోటార్ల వద్ద గంటలు నిరీక్షించిన తడి ఆరని మడి**

**-చెంతన ఎగువ మానేరు ఉన్న కానరాని ప్రయోజనం**

**-సర్వేలకే పరిమితమైన లిఫ్ట్ ఇరిగేషన్**

**-ఎండుతున్న వరిచేలు చూసి దిగాలు చెందుతున్న రైతులు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:





ఆరుగాలం కష్టించి పండించే రైతులకు నిరాశే ఎదురవుతుంది. గత ఏడాది తీవ్ర వర్షాభావ మూలంగా అడుగంటిన భూగర్భ జలాలతో రైతులు అల్లాడుతున్నారు. చెంతన ఎగువ మానేరు ప్రాజెక్టు ఉన్న రైతులకు మాత్రం నీరందని దయనీయ పరిస్థితి నెలకొని ఉంది. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులకు నీళ్లు నింపాలని చేసిన సర్వేలు కాగితాలకె పరిమితమయ్యాయి కానీ నేటికీ అమలుకు నోచుకోలేదు. గంభీరావుపేట మండలం గజ సింగవరం, గోరంటాల, దమ్మన్నపేట, మల్లు పల్లి, నాగంపేట ప్రాంత రైతులు సాగునీటికి అల్లాడుతున్నారు. బోరు మోటార్ల వద్ద రైతులు గంటలు నిరీక్షించిన మడి మాత్రం పారడం లేదని రైతులు దిగాలు చెందుతున్నారు. సముద్ర లింగాపూర్ సెక్టర్ పరిధిలో ఈ ఏడు రబీ సీజన్లో 3170 ఎకరాల పంట పొలాలు సాగు చేశారు. బోరు బావుల వద్ద భూగర్భ జలాలు అడుగంటడం మరోవైపు భానుడి ప్రతాపానికి పలు గ్రామాలలో సాగు చేసిన పంట పొలాలు నీరందక ఎండి పోగా, మరికొన్ని వందల ఎకరాల పంట పొలాలు ఎండు దశకు చేరుకున్నాయి. చెరువుల పైననే ఆధారపడి పంటలు సాగు చేస్తున్న ఈ ప్రాంత రైతం గానికి వర్షాకాలం ఆరంభం నుండి ప్రకృతి కరుణించి పూర్తిస్థాయిలో చెరువులు నిండకపోవడం ప్రతి ఏటా సాగునీటికి తిప్పలు తప్పడం లేదని ప్రాంత రైతులు వాపోతున్నారు. మండల పరిధిలో ఎగువ మానేరు ప్రాజెక్టు ఉన్నప్పటికీ ఈ ప్రాంత రైతులకు ఫలితం లేకుండా ఉంది. గజ సింగవరం గోరంటాల గ్రామాలకు జీవనాధారమైన కమ్మరి చెరువు, ఎర్రకుంట చెరువులకు సింగసముద్రం ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ తో చెరువులు నింపడానికి చేసిన పలు సర్వేలు ఏళ్ల తరబడిగా నీటి మూటలుగానే మిగిలిపోయాయి. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఈ ప్రాంత చెరువులు నింపినట్లైతే చెరువులలో పూర్తిస్థాయి నీరు నిల్వ ఉండి ఈ ప్రాంత పంట పొలాలు సస్యశ్యామలంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పలుమార్లు సర్వే నిర్వహించిన ఫలితం లేకుండా పోయింది. ప్రతి ఏటా ఈ ప్రాంత రైతులకు ఇదే తంతైనా ప్రాంత నాయకులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు తప్ప రైతుల ప్రయోజనాల శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించడం లేదన్నా ఆరోపణలు లేకపోలేదు. ఎంతో ఆశతో పంట సాగుకు వేల రూపాయల పెట్టుబడులు పెట్టి కళ్ళ ఎదుట పంట పొలాలు ఎండి పోవడాన్ని ప్రాంత రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. భూగర్భ జలాలు అడుగంటడం, మరోవైపు మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోవడం వ్యవసాయ సాగుకు పెట్టిన పెట్టుబడి చేతికి అందేనా అని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత నాయకులు రైతుల శాశ్వత పరిష్కార మార్గాలకు కృషి చేయాలని కోరుతున్నారు.

## నీరందక ఎండుతున్న పంట పొలాలు

**-మండల వ్యవసాయ అభివృద్ధి అధికారి సల్లావుద్దీన్**

బోరు బావుల వద్ద భూగర్భ జలాలు అడుగంటి సాగుచేసిన పంట పొలాలు ఎండిపోతున్నాయని మండల వ్యవసాయ అభివృద్ధి అధికారి సలావుద్దీన్ తెలిపారు. సముద్రాలింగాపూర్ సెక్టర్ పరిధిలో ఇప్పటివరకు దాదాపు 50 ఎకరాల పైబడి పంట పొలాలు పూర్తిగా ఎండిపోయినట్లు వివరించారు. రానున్న రోజులలో మరిన్ని పంట పొలాలు ఎండిపోయే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. ఎప్పటికప్పుడు ఎండిన పంట పొలాలను పరిశీలించి నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.